



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 సంచిక : 63 ది.11-5-2024 విజయవాడ శనివారం పేజీలు : 8 వెల : రూ.3/-

## చంద్రబాబు కోసం ఏపీలో కాంగ్రెస్ రంగప్రవేశం చేసిందన్న జగన్

● కడపలో వైసీపీ ఎన్నికల ప్రచార సభ ● కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్డీయేకి ఓటేసినట్టేనని వెల్లడి



**కడప,మే 10 (వార్తాప్రభ) :** కడపలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద నిర్వహించిన వైసీపీ ఎన్నికల సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కడప సిట్టింగ్ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మద్దతుగా మాట్లాడుతూ, సొంత చెల్లెలు షర్మిలపై నిప్పులు చెరిగారు. వైఎస్సార్ పేరును సమాధి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించిందని మండిపడ్డారు. “వైఎస్సార్ మరణం తర్వాత నన్ను, నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టారు. నన్ను అన్యాయంగా 16 నెలలు జైల్లో పెట్టారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ అభిమానులు ఏనాడో సమాధి కట్టారు. ఇప్పుడు ఆయన సమాధి వద్దకు వెళతారంట! ఆయన చనిపోయిన ఇన్నాళ్ల తర్వాత ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వస్తారట! నోటా ఓట్లు కూడా రాని కాంగ్రెస్ కు ఎవరైనా ఓటు వేస్తారా? రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్ కు ఎవరైనా ఓటు వేస్తారా? కాంగ్రెస్ కు ఓటేస్తే మన కళ్లను మనం పొడుచుకున్నట్టే. కాంగ్రెస్ కు ఓటేయడం అంటే టీడీపీని గెలిపించడం కాదా? వైఎస్సార్ వారసులంటూ వస్తున్న వారి కుట్రలను గమనిస్తున్నాం. వైఎస్సార్ చనిపోయాక ఆయనపై కుట్రలు చేసింది ఎవరు? మహానేత వైఎస్ఆర్ పేరు చార్జిషీట్ లో పెట్టింది ఎవరు? పైగా ఆయన పేరును మేమే చార్జిషీట్ లో పెట్టించామని మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపిన మీరా ఆయన వారసులు? నాకంటే 13 ఏళ్ల చిన్నవాడు అవినాశ్... చిన్నపిల్లాడి జీవితాన్ని నాశనం చేయడానికి చంద్రబాబు తదితరులు కుట్రలకు పాల్పడుతున్నారు.

## జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే..మీ భూమి మీది కాదు

● గన్నవరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు ● కూటమి మ్యానిఫెస్టో కళకళలాడుతోంది ● గన్నవరం ప్రజలు వీరోచితంగా పోరాడారు ● పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు. ● జగన్ రెడ్డి అవినీతి సొమ్మును తిరస్కరించిన ఉద్యోగుల చైతన్యం బ్రహ్మాండం ● గన్నవరం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**గన్నవరం,మే 10 (వార్తాప్రభ) :** మే నెలలో సైతం వరుణ దేవుడు మనల్ని కరుణించాడు. అనుమానం లేదు. గెలుపు మనదే. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు వర్షాన్ని, ఎండలను లెక్క చేయకుండా కూటమి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. వరుణ దేవుడు మీ సంకల్పం చూసి భయపడుతున్నాడు. గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్న మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుంటా. గన్నవరం పిల్లసైకో తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు చివరి గడియకు వచ్చాం. మూడు రోజుల్లో ఎన్నికలు ముగియనున్నాయి. తాడేపల్లి ప్యాలెస్ లో ఒక పెద్ద సైకో ఉన్నాడు. గన్నవరంలో ఒక పిల్లసైకో ఉన్నాడు. ఈ పిల్ల సైకో తిన్నింటి వాసాలు లెక్క పెట్టేవాడు. కబడ్దార్ గుర్తుపెట్టుకోవాలి. రాజకీయ రౌడీలను తుంగలో తొక్కేస్తాం. యార్లగడ్డ వెంకట్రావు చదువుకున్న వ్యక్తి. రాజకీయాలను ఆసరా చేసుకోలేదు. తెలివితేటలతో అమెరికా వెళ్లి సంపద సృష్టించిన వ్యక్తి. ఇక్కడ పిల్లసైకో రౌడీయిజం, భూకబ్జాలతో డబ్బులు సంపాదించాడు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నేను ప్రజల గెలవాలని ఆకాంక్షిస్తున్నాం. రాష్ట్రం నిలబడాలి. మీ పిల్లల భవిష్యత్తు వెలగాలి. ఆ ఆలోచన కోసమే పనిచేస్తున్నాం. ఎక్కడకు వెళ్లిన ప్రజలు బ్రహ్మాండంగా స్వాగతం పలుకుతున్నారు. వైసీపీకి డిపాజిట్లు కూడా రావు. చరిత్రలో మీరు చూడని విధంగా పిల్ల సైకో ఓడిపోబోతున్నాడు. ఎగిరెగిరిపడ్డావ్...నా దగ్గర తోక జాడిస్తే..తోక కత్తిరిస్తాం..కాని ఎవరిని వదిలిపెట్టం.

**కూటమి మ్యానిఫెస్టో కళకళలాడుతోంది..** నవరత్నాలుతో ప్రజలను నవమోసాలు చేశాడు జగన్ రెడ్డి. అందుకే మనం సూపర్ సిక్స్ ఇచ్చాం. మన ఎన్నికల మ్యానిఫెస్టో ముందు జగన్ రెడ్డి మ్యానిఫెస్టో వెలవెలబోయింది. మనది కళకళలాడింది. కూటమి మ్యానిఫెస్టో హామీలను తప్పకుండా అమలు చేసే బాధ్యత మాది. ఆడబిడ్డలు సైతం వర్షాన్ని లెక్కచేయకుండా మీటింగ్ కు వచ్చారు. ఇది నేను ఎన్నడూ మరిచిపోలేను. నా గెండెల్లో పెట్టుకుంటాను. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇక్కడ 9 సార్లకు గాను 8 సార్లు గెలిచింది తెలుగుదేశమే. యార్లగడ్డ గెలుపు రాసుకోండి.

**గన్నవరం ప్రజలు వీరోచితంగా పోరాడారు..** తెలుగుదేశం పార్టీ ఆపీసుకు నిప్పు పెట్టినప్పుడు, నన్ను జైల్లో పెట్టినప్పుడు మీరు వీరోచితంగా పోరాడారు. త్యాగాలు చేశారు. ఒక క్రమశిక్షణ కలిగిన సైన్యం మాదిరి ముందుకు పోతున్నారు. కూటమి మ్యానిఫెస్టోను ఇంటింటి తీసుకెళ్లండి. ఆడబిడ్డలను ఆదుకునే పార్టీ తెలుగుదేశం. ప్రతీ ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంతమంది బిడ్డలుంటే అంతమందికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తాం. ధరలు పెరిగాయి. పెట్రోలు, డీజీల్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి. ఎన్నికల ముందు గుద్దులు..తర్వాత గుద్దులు గుద్దిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. ఆడబిడ్డలు ఆనందం లేరు. అందుకే మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చే బాధ్యత నాది. ఆడబిడ్డలు గన్నవరం నుంచి ఎక్కడికీ వెళ్లాలన్నా, మీ పుట్టిళ్లకు పోవాలన్నా..ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా వెళ్లండి. బేషజాలు లేకుండా వెళ్లండి..సురక్షితంగా తిరిగి మీ ఇళ్లకు చేర్చే బాధ్యత నాది పవన్ కళ్యాణ్ ది. దోపిడీ రాజ్యం నడుస్తోంది. మద్యం, ఇసుకలో దోచేశారు. పోలవరం కాలువల్లో మట్టి దొంగతనం చేసిన నీచులు వైసీపీ నాయకులు. కొండల్ని తవ్వేసిన అనకొండలు వారు. భూ కబ్జాలు పెరిగాయి.

**జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే..మీ భూమి మీది కాదు..** మీ పట్టాదారు పాస్ పుస్తకాలపై కూడా జగన్ ఫోటో వేసుకున్నాడు. భూమి మీదా? జగన్ రెడ్డిదా? మీ భూమిపై ఆయన ఫోటో ఎందుకు? మీ తాతలు, తండ్రలు ఇచ్చిన భూమి పత్రాలపై జగన్ రెడ్డి బొమ్మలున్న ఈ పాస్ పుస్తకాలను ఏం చేయాలి. చించి చెత్తబుట్టలో వేయాలా వద్దా? జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే మీ భూమి మీకు కాకుండా పోతుంది. ఒరినల్ పత్రాలు జగన్ రెడ్డి వద్ద పెట్టుకుని మీకు జెరాక్సు కాపీలు ఇస్తానంటున్నాడు. అవి నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావు. సాక్షికి గుమస్తా..రాష్ట్రానికి సలహాదారుడైన సజ్జల ఏదైనా చేస్తానంటున్నాడు. మీ భూమి పత్రాలపై ఒక గుమస్తాను పెత్తనం ఏంటి?. ఆ గుమస్తా మీ పత్రాలకు భద్రత కల్పిస్తాడంట. గుమస్తాలు సలహాదారులైతే ఇలాంటి నిర్ణయాలే తీసుకుంటారు. మన ఆస్తిపై జగన్ రెడ్డి పెత్తనం ఏంటి? ఆస్తులు కొట్టేయడానికి ఇదో కొత్తమార్గం. ల్యాండ్ టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ను జగన్ రెడ్డే నామినేట్ చేస్తాడు. ఆయన చెప్పిందే ఫైనల్. మీ భూములపై న్యాయం చెప్పేందుకు కోర్టులకు కూడా హక్కు లేదంట. దీనిపై జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు. నేడు మీ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు, 10/1 అండంగల్, ఈసీలు ఉన్న జగన్ రెడ్డి సైకోలు భూములను కొట్టేస్తున్నారు. ఇవన్నీ లేకపోతే రేపు మీరేమవుతారు.

**మీరు ఓటు వేయకపోతే..మీ ఇంటికి గొడ్డలి వస్తుంది..** ఆడబిడ్డలు గుర్తుపెట్టుకోండి. ఎన్నికల్లో ప్యాన్ తిరిగితే మీ మెడకు ఉరే. మీరు ప్యాన్ కు ఉరి వేస్తేనే మీ ఆస్తులకు రక్షణ. అందుకే, నేను వస్తానే..లాండ్ టెటిలింగ్ యాక్టును రద్దు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్రవేసి మరలా మీకు పాస్ పుస్తకాలు ఇస్తా. రేపు మధ్యాహ్నం ప్రజలందరూ అన్ని బూతులకు వచ్చి జగన్ రెడ్డి ఇచ్చిన జెరాక్స్ కాపీని చింపి చెత్తబుట్టలో వేయండి. మీ ఆస్తులకు భద్రత కావాలంటే ఉదయం 7 గంటలకే మీరు పోలింగ్ బూతులకు వెళ్లాలి. మీరు ఓటు వేయకపోతే..మీ ఇంటికి గొడ్డలి వస్తుంది. మీకు గొడ్డలి కావాలా?

**జగన్ రెడ్డి అవినీతి సొమ్మును తిరస్కరించిన ఉద్యోగుల చైతన్యం బ్రహ్మాండం..** జగన్ రెడ్డి టీచర్లను వేధించారు. మద్యం షాపుల వద్ద డ్యూటీకి పెట్టారు, టాయ్‌లెట్ల పోటోలు తీయించారు. అందుకే నిన్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగుల్లో టీచర్లందరూ జగన్ రెడ్డిని వ్యతిరేకించారు. పోలీసులు బ్రహ్మాండంగా ఓటువేశారు. ఉద్యోగస్తుల్లో నూటికి తొంభై శాతం మంది మనకే ఓటేశారు. ఇది రాష్ట్రంలోని ట్రెండ్ కు నిదర్శనం. రేపు జరగబోయే ఎన్నికల్లో ఊర్లకు ఊర్లు ఒకటి అవుతాయి. జగన్ రెడ్డి వద్ద డబ్బులుంటే మా దగ్గర నీతి ఉందని ఉద్యోగస్తులు నిరూపించారు. జగన్ రెడ్డి డబ్బులను తిరస్కరించారు. నువ్విచ్చే అవినీతి డబ్బులు మాకొద్దంటూ..మన దగ్గరకు వచ్చి రూ.5, రూ.10 వేలు ఇచ్చి ఎన్నికల ఖర్చులకు ఉంచమని చెప్పారు. ఉద్యోగులలో ఉన్న చైతన్యం బ్రహ్మాండం. వారిని అభినందిస్తున్నా. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం. యార్లగడ్డ వెంకట్రావు వీరోచితంగా పోరాడుతున్నారు. భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నా. పిల్లసైకో అక్రమ కేసులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకు సాగి వీరోచితంగా పోరాడాడు. వెంకట్రావు పోరాటాన్ని నేను గుర్తించాను. భవిష్యత్తులో ఆయనకు సముచితమైన గౌరవం ఇస్తాం. ఈ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. పిల్ల సైకోను శాశ్వతంగా భూస్థాపితం చేయాల్సిన అవసరం ఉంది. బాలశౌరి ఒక మంచి నాయకుడు. జగన్ రెడ్డి నన్ను, పవన్ కళ్యాణ్ లను తిట్టమంటే...తిట్టే సంస్కృతి తనది కాదని అభివృద్ధి చేయడమే తెలుసని బయటకొచ్చిన నాయకుడు బాలశౌరి. జగన్ రెడ్డి ఎంపీ ఇస్తానంటే వద్దని జనసేనలో చేరారు. మంచి మెజారిటీతో గెలిపించండి. పొత్తు ధర్మంలో భాగంగా నారాయణరావుకు సీటు కేటాయించలేక పోయినా అభ్యర్థులకు పూర్తిగా సహకరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ న్యాయం చేసే బాధ్యత నాది. జగన్ రెడ్డితో విసిగిపోయి వారు మన వద్దకు వస్తున్నారు. వారికి కూడా న్యాయం చేస్తాం.

## మార్చురీలో మృతదేహాలకు భద్రత ఏది...?

● ఎలుకలకు ఆహారంగా మార్చురీలో మృతదేహాలు ● మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం మార్చురీలో మృతదేహాలను పీక్కుతింటున్న ఎలుకలు ● ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్య వైఖరే కారణమా...? ● ఆగ్రహం వ్యక్తంచేస్తున్న మృతుడి తాలూకా బంధువులు ● నిర్లక్ష్య ధోరణితో వ్యవహారిస్తున్న ఆరోగ్య సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న బాధిత కుటుంబ సభ్యులు







**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని మార్చురీ విభాగంలో ఉంచిన మృతదేహాలకు భద్రత లేకుండా పోయింది. ఆసుపత్రి సిబ్బంది యొక్క అలసత్వమో లేక మార్చురీ విభాగంలో సరైన భద్రతా ప్రమాణాలు లేకపోవడమో ఏది ఏమైనాప్పటికీ మార్చురీ లో ఉంచిన మృత దేహాలను ఎలుకలు పీక్కుతింటు న్నాయి.మార్చురీ లో ఉంచిన మృత దేహాలకు భద్రత లేకపోతే ఎలా అని మృతుడి తాలూకా బంధువులు ఆసుపత్రి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాలలోకెలితే......**

**మైలవరం,మే 10 (వార్తాప్రభ) :** మైలవరం మండలం కొత్త మంగాపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి అచ్చిరెడ్డి జి.కొండూరు మండలం చెర్వు మాధవరం రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ పక్కన అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మార్చురీ లో ఉంచిన మృతుడి ముఖ భాగం,శరీరాన్ని ఎలుకలు కొరికి వేశాయి. మృతుడి ముఖంపై ఉన్న శరీరాన్ని తినేయడాన్ని చూసి బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేమని అడిగితే సిబ్బంది దాటావేసే సమాధా నాన్ని చెబుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్లక్ష్య ధోరణితో వ్యవహారిస్తున్న సిబ్బందిపై సంబంధిత శాఖ ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చివరి 72 గంటల్లో, పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లు ఇవే - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి, మే 10 (వార్తాప్రభ) :** ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని జిల్లా ఎన్నికల యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం చివరి 72 గంటల్లో మరియు పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఒక ప్రకటనలో వివరించారు. హింసకు, రీపోలింగ్ కు తావు లేకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల డీఈవో లను, ఎస్పీ లను ఆయన ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో ఈ నెల 13 న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో చివరి 72 గంటల్లో చేయాల్సిన ఏర్పాట్లను ఆయన వివరిస్తూ ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి పోల్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమల్లోకి వస్తున్నదని, ఆ సమయంలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరూ ఉల్లంఘించకూడదన్నారు. చట్టవిరుద్ధమైన సమావేశాలపై నిషేధం మరియు 48 గంటల వ్యవధిలో (సైలెన్స్ పీరియడ్) బహిరంగ సభలను నిర్వహించడంపై సీఆర్ పీసీ యొక్క సెక్షన్ 144 కింద నిషేదిస్తూ ఆదేశాలు జారీ చేయబడతాయన్నారు. ఈ అంశం సెక్షన్ 144లో ప్రత్యేకంగా ఉండాలన్నారు. పోల్ ముగింపు సమయం ఆధారంగా 48 గంటల డ్రై డే సమయం సవరించబడుతుందన్నారు. పోల్ ముగిసే 48 గంటల ముందు లౌడ్ స్పీకర్లను అనుమతించకూడదన్నారు. ఎన్నికల్లో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ఉండేందుకై ఆయుధాలు, మందుగుండు సామగ్రి అక్రమ రవాణాను నిరోధించడానికి పోలింగ్‌కు 3 రోజుల ముందు నుండి రాష్ట్రంలోను, అంతర్ రాష్ట్రాల నుండి వచ్చే లారీలు, వాణిజ్య వాహనాలు, తేలికపాటి వాహనాల కదలికలపై గట్టి నిఘా ఉంచడం జరిగిందన్నారు. పొరుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్నా ఆంధ్రప్రదేశ్‌లో ఓటు ఉన్న ఓటర్లు అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఎస్‌హెచ్‌జి సభ్యులకు నిధులు, బహుమతులు, ఆహారం ఉచితంగా పంపిణీ చేయకూడదని, కమ్యూనిటీ హాళ్ల వినియోగం, కూపన్‌లు/కార్డుల పంపిణీ, కమ్యూనిటీ కిచెన్ మొదలైనవి దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గం వెలుపల నుండి ప్రచారం నిమిత్తం తీసుకువచ్చిన మరియు నియోజకవర్గ ఓటర్లు కాని రాజకీయ కార్యకర్తలు/పార్టీ కార్యకర్తలు అందరూ ప్రచార సమయం ముగిసిన వెంటనే నియోజకవర్గం నుండి వెళ్లిపోవాలి. రాజకీయ పార్టీల రాష్ట్ర ఇన్చార్జిగా ఉన్న ఆఫీస్ బేరర్లు రాష్ట్ర ప్రధాన కార్యాలయంగా ప్రకటించబడిన ప్రదేశంలో మాత్రమే ఉండాలని, తమ పార్టీ కార్యాలయాన్ని దాటి బయటకు వెళ్లకూడదన్నారు.



మైలవరంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది.
- జి.కొండూరు,మే 10 (వార్తాప్రభ) :






# నూజివీడు కాపులకు కళ్యాణ మండపం కట్టిస్తా - కొలుసు పార్థసారథి



**నూజివీడు,మే 10 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో కాపు సోదర సోదరీమణుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా నూజివీడు నియోజకవర్గం జనసేన బిజెపి పార్టీల బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.. కొన్ని దశాబ్దాలగా నూజివీడు నియోజకవర్గం లో కాపు సోదర సోదరీమణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని, కాపులను రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్తానని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెండున్నర సంవత్సరం కాలంలోనే రెండు కోట్ల రూపాయలతో అత్యధిక సౌకర్యాలతో నూజివీడులో కాపు కళ్యాణ మండపం నిర్మిస్తాను అని దాని పూర్తి నిర్వహణ మొత్తం కాపు సోదరులు చేసుకొనే విధంగా చేస్తానని కాపులకు హామీ ఇవ్వడం జరిగింది, పవన్ కళ్యాణ్ చంద్రబాబునాయుడు నరేంద్ర మోడీ ఆశీస్సులతో తాను నూజివీడు నుంచి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. తనకు కాపులకు విడదీయలేని బంధం ఉందని తనకు రాజకీయంగా అవకాశం కల్పించిన రాజకీయ గురువు బూరగడ్డ వేదవ్యాస్ అని, తనకు అత్యంత స్నేహితుడు వంగవీటి రాధాకృష్ణ అని, నేటికీ కూడా చిరంజీవి తో సత్సంబంధాలు కొనసాగిస్తున్నానని, కంచి రామారావు కి రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ గా తానే అప్పటి ముఖ్యమంత్రి తో మాట్లాడి చేయించాలని తెలియజేశారు.. నూజివీడు నియోజకవర్గం లో కాపులు రాజకీయ ఎదుగుదలకు తాను భరోసా ఇస్తున్నాను అని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఎడ్ల శ్రీను , పసుపులేటి రాము ( ఎల్ఐసి ) , వడ్డే ఫణి, గోపిశెట్టి కుమార్, నాళ్ళ వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి రాము , అనమాల సాంబశివరావు, పగడాల శీను, బండారు శివ, పాటిమీద హనుమంతరావు, కోన్నంగుంట వేణు, మండా శ్రీనివాసరావు, సింగంశెట్టి బాలకోటయ్య, తిరుమలశెట్టి వెంకట మల్లికార్జునరావు (టీవీ ) , మమ్ములనేని సునీల్ కుమార్ , నాయుడు శ్రీనివాసరావు, ఇంటూరి చంటి, మాగం వేణు, ముత్యాల కామేష్, వంగమూడి ఆనంద్, కొండూరు సత్యనారాయణ, అనుమాల జగన్ , రెడ్డి సంతోష్, యడ్ల రాజేశ్వరరావు, తిరుమరెడ్డి నాగరాజు , జంధ్యావుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# మజ్జిగ పంపిణీ చేసిన నాయి బ్రాహ్మణ సంఘం



**కృత్తివెన్ను,మే 10 (వార్తాప్రభ) :** బంటుమిల్లి శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మాటూరి కుమార్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘం తరఫున ఒక్కరోజైనా మజ్జిగ పంపిణీ చేయాలని సంఘం పిలుపుమేరకు ఈరోజు మజ్జిగ పంపిణీ చేశామని ఆయన తెలియజేశారు. కమిటీ నిర్ణయం ప్రకారం ఇంక ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దేవరపల్లి శ్రీను, సెక్రటరీ మేడూరి సాయి, జాయింట్ సెక్రెటరీ జంపల సాయి ప్రసాద్, ట్రెజరీ ముత్యాలపల్లి దుర్గారావు, మెంబర్స్: డి.బాబి, డి.నవీన్, కె.సాయి బాలాజీ, తుమ్మిడి శివ, కొమ్మలపాటి రవి, దాలిపర్తి అంకమ్మ ,సిహెచ్ సుబ్రమణ్యం ,తదితర సంఘం కార్మికులు పాల్గొన్నారు.

# సత్య మాధురి ప్రచారానికి విశేష ఆదరణ



**ప్రత్తిపాడు,మే 10 (వార్తాప్రభ) :** రాజన్న, సత్యప్రభ రాజా ముద్దుబిడ్డ,టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ స్టార్ క్యాంపెయినర్, యువ నేత వరుపుల సత్య మాధురి తన ఎన్నికల ప్రచారం ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని తన మాతృ మూర్తి వరుపుల సత్య ప్రభ రాజా విజయం కోసం ప్రత్తిపా డు తోటవీధిలో కొనసాగించారు. ప్రత్తిపాడు తోటవీధిలో గడప గడపకు తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం కొనసాగించారు.తల్లి సత్య ప్రభ ఎమ్మెల్యే అభ్యర్థినిగా పోటీ చేస్తున్నారని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు అని వారి గుర్తు గాజు గ్లాసు అంటూ ఓటర్లను ఓటు వేయమని అభ్యర్థించారు.చిరునవ్వుతో పలుకరిస్తూ మాధురి చేస్తున్న ప్రచారం ఓటర్లను విశేషంగా ఆకట్టుకొంది.మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ ఎన్ డిఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది , యువతకి భవిష్యత్ ఉంటుందని ఆమె ప్రచారం కొనసాగించారు... కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, జన సైనికులు, బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# వీరవల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం



**హనుమాన్ జంక్షన్,మే 10 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను బ్యాలెట్ నమూనాను అందజేసి బందర్ పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు మరియు గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ నమోనా పత్రంలో ఉన్న మూడో నెంబర్ పై ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వారిరువురిని ఆశీర్వదించి గెలిపించమని ఇంటింటికి ప్రచారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కోడేబోయి-ఎనబాబి, గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, ఆత్మూరి బాలాజీ, దారపు రెడ్డి, సుబ్రమణ్యం, వేము నాగభూషణం, బేతాళ వినయ్, బొడ్డు శ్రీధర్, సిహెచ్ బుజ్జి, రాయి సాంబశివరావు, వెలగపల్లి మరి అన్న, రాయి ప్రభు కుమార్, గండి చిన్నారావు, మోర్లఅంజనేయులు,తదితర పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# కోలవెన్నులో తుమ్మల బుడ్డి ఎన్నికల ప్రచారం



**కంకిపాడు,మే 10 (వార్తాప్రభ) :** మండలంలోని కోలవెన్ను గ్రామం, గ్రామ శివారు ప్రాంతాలైన మాదాసువారిపాలెం, కోమటి గుంట లాకులు, క్రిస్టియన్ పేటలో శుక్రవారం పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థి బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి బాల సౌరి లను గెలిపించాలని కోరుతూ ఇటీవలే వైసిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరిన తుమ్మల చంద్రశేఖర్(బుడ్డి) గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాని ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతాయని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పిల్లలకు భవిష్యత్తు ఉండాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మల జగదీష్, కంచర్ల శేషగిరి, కె. సురేష్, ఆదినారాయణ, బొబ్బ శ్రీను, పండలనేని అజయ్, విజయ్, కంచర్ల మోహన్, జనసేన పార్టీ ప్రతినిధులు అయ్యప్ప ,గణపతి తదితరులు పాల్గొన్నారు.

# మార్పునకు నాంది పలకండి : పంతం నానాజీ

● ఎన్నికలు శాంతియుతంగా జరుపుకుందాం





**కాకినాడ రూరల్,మే 10 (వార్తాప్రభ) :** ఒక్క అవకాశం అని రాష్ట్రాన్ని నిలువునా ముంచాడని, మరో అవకాశం ఇస్తే రాక్షస పాలనే రాజ్యమేలుతుందని,ఓటుతో ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడాలని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ నియోజకవర్గ కరప మండలంలో పెద్దాపురపాడు, యండమూరు, విజయరాయుడుపాలెం,47వ డివిజన్లో రోడ్డు షో ప్రచార కార్యక్రమం యాత్ర జరిగింది. కార్యకర్తలు, నాయకులు అభిమానాన్ని చాటుతూ ఆయన్ను గజమాలతో సత్కరించారు. రోడ్డు షో తో పాటు ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు అధికారం చేపడితే,అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం ముందుకెళ్తుందన్నారు. ఈ ఐదేళ్లలో విధ్వంసకరమైన పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారన్నారు. ఈ లోటుని పుడ్చాలంటే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాలన్నారు. యువతకు నిరుద్యోగ భృతి పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెలా 1500, వృద్ధులకు నెలకు 4000 పెన్షన్లతో ఉమ్మడి మేనిఫెస్టో మంచి ఆదరణ పొందుతుందన్నారు. కాకినాడ రూరల్ లో ఎనిమిది అంశాలతో మినీ మేనిఫెస్టో సిద్ధం చేశామని, మౌలిక సదుపాయాలు, స్థానిక పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రత్యేక బృందం ఏర్పాటు, ఎన్టీఆర్ బీచ్ సుందరీకరణ వంటి ప్రధాన అంశాలతో కాకినాడ రూరల్ ని అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు గాజు గ్లాసుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎన్నికలు శాంతియుతంగా జరుపుకుందాం..** కాకినాడ రూరల్ లో ఎన్నికలు శాంతియుతంగా జరుపుకుందామని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు.అధికార వైసీపీ పార్టీ పోలీసులతో బైండోవర్ కేసులు పెట్టించి, జనసైనికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.ప్రత్యర్థులు ఓటర్లను అభ్యర్థించుకోవడం తప్పులేదు కానీ భయభ్రాంతులకు గురి చేస్తే జన సైనికులు అన్ని రకాలుగా సిద్ధంగానే ఉన్నామన్నారు. నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఎన్నికలు జరుపుకుందామని ఆయన తెలిపారు.

# డా॥మల్లాడి ప్రచారానికి విశేష స్పందన



**కాకినాడ,మే 10 (వార్తాప్రభ) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నకు ఎలక్షన్ కమిటీ మెంబరు కాకినాడ సిటీ జగన్నాధపురంకు చెందిన సేవా రత్న డా.మల్లాడి రాజేంద్ర ప్రసాద్ ఎన్డియే కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తూ తన కార్యకర్తలతో కలిసి కాకినాడ సిటీ, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అనేక మత్స్యకార గ్రామాల్లో సుడిగాలి పర్యటన జరిపారు. కాకినాడ పార్లమెంటుకు పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించి మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాకినాడ సిటీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి చెందిన తెలుగుదేశం అభ్యర్థి,వనమాడి కొండబాబును, కాకినాడ రూరల్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి తరపున జనసేన అభ్యర్థి పంతం నానాజీని గెలిపించేందుకు రెండు నియోజక వర్గాలలోవాడవాడలా తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని వారినే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్,మోదీ,చంద్రబాబులో సహకారంతో తప్పకుండా కృషి చేస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడతామని రాజేంద్ర ప్రజలకు తెలిపారు. రాష్ట్రం,గాని దేశం గాని బాగుపడాలంటే సంక్షేమంతో బాటు అభివృద్ధి సమర్ధవంతంగా సాధించగలిగే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడాలని అందుకు అందరూ తమ ఓటు ఎన్డీయే అభ్యర్థులకు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రాంతంలో మత్స్య కారులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పవన్ కళ్యాణ్ సహకారంతో నెరవేర్చుడానికి సాయ శక్తులా ప్రయత్నిస్తామని ఆయన పేర్కొన్నారు. రోడ్లు,కరెంటు, విద్య వైద్య రంగంలోనూ,నిత్యావసర వస్తువుల ధరలు స్థిరీకరణ వంటి విషయాల్లో ప్రజలకు ఎంతో మేలు చేకూరేలా కృషి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ ప్రజా చైతన్య కార్యక్రమం ఆయనతో పాటు ఎంతోమంది జనసేన , తెలుగుదేశం, భాజపాకు చెందిన నాయకులు, మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటే ...వజ్రాయుధం...

● యువత ఓటింగ్ లో పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది : చంద్రగిరి తాసిల్దార్ మారుతి



**చంద్రగిరి,మే 10 (వార్తాప్రభ) :** ఓటే వజ్రాయుధమని, దేశ దశ, దిశను మార్చే గొప్ప ఆశ్రమని చంద్రగిరి తాసిల్దార్ మారుతి పేర్కొన్నారు. దేశ యువతకు బంగారు భవిష్యత్తునిచ్చే దిక్కుచి అని తెలిపారు. దేశంలో నివసిస్తున్న 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ ..భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తోందని గుర్తు చేశారు. తమ నాయకులను ఎన్నుకోవడానికి, తమ దేశం ఎలా నడుస్తుందో తెలుసుకునేందుకు ఓటింగ్ ఒక ముఖ్యమైన మార్గం అన్నారు. ప్రజాస్వామ్య సమాజంలో స్వేచ్ఛ , స్వతంత్ర భావనను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. కాలానికి అనుగుణంగా జనాభా అవసరాలు , ఆకాంక్షలు మారుతున్నందున దేశ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ మరింత ప్రాముఖ్యంగా మారిందన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో యువతకు ఆసక్తి తగ్గుతుందని పేర్కొన్నారు. నేను ఒక్కడినే ఓటు వేయకపోతే ఏమవుతుందిలే అన్న భావన వేలునుకుందని ఇది ప్రజాస్వామ్యానికి విఘతము అన్నారు. నీటి చుక్కలన్ని కలిస్తేనే సముద్రం అని, అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఐదేళ్లకు ఒకసారి ఒక గంట కేటాయిస్తే చాలు ..తమ తలరాతలు మార్చే ప్రతినిధిని ఎన్నుకోవన ఎన్నుకోవచ్చు అన్న వాస్తవాన్ని గుర్తు చేస్తున్నామన్నారు . ప్రతి ఒక్కరు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలని తాసిల్దార్ మారుతి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇవ్వండి - ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్

● కొండపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కిరణ్







**ఇబ్రహీంపట్నం (కొండపల్లి),మే 10 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ కి కూడా ఒక అవకాశం ఇవ్వాలని ఇండియా వేదిక బలపరిచిన మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీం పట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీలో బొర్రా కిరణ్ సిపిఎం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఇంటింటి కి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.హస్తం గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్ల ను కోరారు. కొండపల్లి మున్సిపాలిటీలో ఆర్ సి యం కాలనీ, రిక్షా కాలనీ లలో కిరణ్ ప్రచారం నిర్వహించారు.ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలు అమలుపరుస్తుందని అన్నారు.స్థానికం గా ప్రజలు ఇబ్బంది పడుతున్న థర్మల్ నుంచి వస్తున్న బూడిద రవాణా ను నివారిస్తామని, ఇంటింటికి నీటి కుళాయి ఏర్పాటు చేస్తామని,కొండపల్లి మున్సిపాలిటీ ని మోడల్ మున్సిపాలిటీ గా అభివృద్ధి చేస్తామని బొర్రా కిరణ్ హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రచారనికి ప్రజల స్పందన బాగుంది.ఈ కార్యక్రమం లో సీపీఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపిద్దాం

ఆర్. కె. స్ట్రీట్ కాలని అధ్యక్షులు పురేందర్ రెడ్డి.



**కూకట్పల్లి,మే 10 (వార్తాప్రభ) :** చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు స్థానిక కార్పొరేటర్ రోజా దేవి తో కలిసి శుక్రవారం ఆర్.కె స్ట్రీట్ కాలనీ లో గడపగడపకు వెళ్లి కరపత్రం అందజేసి కారు గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన ఆర్కే స్ట్రీట్ కాలనీ అధ్యక్షులు పురేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పురందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రోజా దేవి ఆధ్వర్యంలో కాలనీలో సిసి రోడ్లు,మంచినీటి పైపైన్లు,విద్యుత్ స్తంభాలు,వీధిలైట్లు తదితర అభివృద్ధి పనులు విజయవంతంగా చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఆర్.కె స్ట్రీట్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి,రాంచందర్ రావు, కార్తీక్ రావు, కమిటీ సభ్యులు శ్రీధర్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,జి. ప్రసాద్, వెంకటేశ్వరరావు,కిషోర్, మూర్తి, రవి, కిరణ్,సత్యనారాయణ, లక్ష్మీనారాయణ,సూరిబాబు, వెంకటేశం, చంగల్ రెడ్డి, రాఘవేందర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమిని గెలిపిస్తే తిరిగి ప్రశాంతంగా కాకినాడ నగరం



**కాకినాడ,మే 10 (వార్తాప్రభ) :** టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమి తరుపున పోటీ చేస్తున అభ్యర్థులను గెలిపిస్తే తిరిగి కాకినాడలో ప్రశాంత వాతావరణం కలుగుతుందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. కాకినాడలో ప్రస్తుత సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పలకాలని అందుకు ఈనెల 13వ తేదీన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. శుక్రవారం కాకినాడలోని ఓ హోటల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి చెందిన నేతలు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, నల్లం శ్రీనివాస్, గట్టి సత్యనారాయణ, మాకిరెడ్డి భాస్కర్ గణేష్, గుత్తుల రమణలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎటువంటి అన్యాయం, అక్రమాలు, భూకబ్జాలు జరగమని హామీ ఇచ్చారు. నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పన, కాకినాడ పోర్టు అభివృద్ధి, డ్రైనేజీ తాగునీటి సమస్యలు లేకుండా ఇబ్బందులను పరిష్కరిస్తామని చెప్పారు. కాకినాడలో ఎమ్మెల్యే ద్వారంపూడి కుటుంబాలు దౌర్జన్యానికి కాకినాడ ప్రజలు అడ్డుకట్ట వేయాలని ఓటును వినియోగించాలని రామారావు, శ్రీనివాస్, సత్యనారాయణ, గణేష్, రమణలు సూచించారు.

# అన్న సిల్వర్ జూబ్లీ కళ్యాణ వారోత్సవాలు - తమ్ముడు మజ్జిగ పంపిణీ



**విస్సన్నపేట,మే 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విజయకృష్ణ ఐరన్ హార్డ్వేర్ అధినేత కంభంపాటి బద్రీనాథ్ సిల్వర్ జూబ్లీ వివాహ వారోత్సవాలలో భాగంగా తమ్ముడు శ్యాంప్రసాద్ స్టీల్ సిండికేట్ అధినేత శ్యామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులు మినరల్ కూలింగ్ బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగమంత కుటుంబం అనుకుని అందరూ చల్లగా ఉండాలి వారి ఆనందాన్ని మనం పాలు పంచుకోవాలి అనే లక్ష్యంగా పాద చారులకు వాహనదారులకు మజ్జిగ త్రాగినంత పంపిణీ చేస్తున్నామన్నారు.

# ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో టి.డి.పి.అభ్యర్థి కొలుసు పార్థసారథి





**నూజివీడు, మే 10 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలో పైడి అప్పారావు కల్యాణ మండపంలో గంధం నరసింహారావు ఆంధ్వర్యంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం నిర్వహించారు.......ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి హాజరయ్యారు..ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటున సైకిల్ గుర్తుపై వేసి అధ్యధిక మెజారిటీ గెలిపించాలని ప్రజలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కందుల సత్య నారాయణ , పందింటి కిషోర్ ,సముద్రాల శ్రీధర్ , మిరియాల కృష్ణ , గంధం భాస్కరవు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు ఆర్.కృష్ణయ్యకు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయాలి : బీసీ నేత బెజవాడ గణేష్




**విజయవాడ, మే 10 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బెజవాడ గణేష్ అన్నారు. విజయవాడ గురునానక్ కాలనీలో ఆర్ కృష్ణయ్య పై జరిగిన దాడిని నిరసిస్తూ బీసీ యువకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బెజవాడ గణేష్ మాట్లాడుతూ తక్షణమే ఎన్నికల అధికారులు ఆర్.కృష్ణయ్యకు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ కృష్ణయ్య అంటే బీసీల సంపదని తెలిపారు

# ఓటు వేయడం కాదు పలువురితో వేయించండి : వక్తల పిలుపు



**కుత్బుల్లాపూర్ మే 10 (వార్తాప్రభ)** : ఓటు మనం వేయడంతో పాటు పదిమందితో వేయించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్, పిలుపునిచ్చారు. ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో గాజులరామారం హెచ్ ఏ ఎల్ కాలనీ వసుదైక నిలయంలో ప్రముఖ న్యాయవాది ఉప్పల అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్యం ఓటు ప్రాముఖ్యత అనే కార్యక్రమంలో గోగులపాటి కృష్ణమోహన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవుని మనుగడకు ఓటు అనగా ఆక్సిజన్ ఎంత అవసరమో ప్రజాస్వామ్యంలో మన భవిష్యత్తుకు ఓటు కూడా అంతే అవసరమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరోజు ఆ ఒక్క రోజు బద్ధకాన్ని విడనాడి తాము ఓటు వేయడంతో పాటు ఇతరులతో కూడా ఓటు వేయించేలా కృషి చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు సర్వేపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేసిన వారికే ప్రభుత్వం అందించే ఉచిత పథకాలు అందే విధంగా చట్ట సవరణలు తీసుకువస్తే ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఓటు హక్కు వినియోగించుకునేలా బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నావజ్జుల సూర్యప్రకాశరావు, కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్, దండిగం సుధాకర్ శర్మ ప్రభృతులు పాల్గొని ఓటు విలువ ఓటర్ల చైతన్యంపై ప్రసంగించారు. అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవ సంఘం ముద్రించిన శ్రీ క్రోధి నామ సంవత్సరం పంచాంగాలను అతిధులకు అందించారు.

# బి. ఆర్.ఎస్. అభ్యర్థి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం

● ప్రజలకు పార్టీ శ్రేణులకు బి.ఆర్.ఎస్. నాయకులు ఎండి అన్వర్ షరీఫ్ విజ్ఞప్తి





**శేరిలింగంపల్లి,మే 10 (వార్తాప్రభ)** :రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు మద్దతుకై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా మియాపూర్ 108 డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ ఎస్టేట్,ప్రగతి ఎంక్లేవ్,నీలిమ గ్రీన్స్,నీలిమ హైట్స్,రాధా మాధవ్ అపార్ట్మెంట్స్, హేమ దుర్గా అపార్ట్మెంట్స్,మియాపూర్ గ్రామం కుతుబ్ షాహీ మజీద్లో శుక్రవారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ ప్రెసిడెంట్ ఎం.డి.అన్వర్ షరీఫ్ డివిజన్ లో ఇంటింటికి ప్రచారంలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎం.డి.అన్వర్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడిగామని అని ఎం.డి.అన్వర్ షరీఫ్ అన్నారు.కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నిలబెట్టడం జరిగినదని ఎం.డి.అన్వర్ షరీఫ్ తెలియచేసారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి,సమిష్టి కృషి తో పని చేద్దాం అని,బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అని చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్,బండారు మహేందర్ ముదిరాజ్,బి.ఎస్.ఎన్ కిరణ్ యాదవ్,మహమ్మద్ కాజా,ముజీబ్,రోషన్ అలీ,ప్రసాద్ ముదిరాజ్,గంగాధర్,ఫెరోజ్ షరీఫ్,రాజు,బాబురావు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్.అభ్యర్థి కాసానీ జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజరిటీతో గెలిపించండి.

## -ముస్లిం సోదరులకు కార్పొరేటర్ రాగం నాగేంద్రర్ యాదవ్ విజ్ఞప్తి

**శేరిలింగంపల్లి,మే 10 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ మస్జీద్ ఈ హుస్సేనీ మరియు లింగంపల్లి మెయిన్ రోడ్డు యందు మోతి మస్జిద్ ల వద్ద చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కారు



గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ముస్లిం సోదరులకు స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను ఇచ్చి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రచారం నిర్వహించారు. మస్జీద్ ల వద్ద ఎన్నికల ప్రచారం అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేసిందని చెప్పారు. మరొకమారు కారు గుర్తుకు ఓటు వేసి కాసాని ని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బిజెపి పార్లమెంటు అభ్యర్థి లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయం

● బిజెపి నాయకులు మనోజ్ కుమార్



**కూకట్ పల్లి, మే 10 (వార్తాప్రభ)**:చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లక్ష మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. వివేకానంద నగర్ డివిజన్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో మనోజ్ కుమార్ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వివేకానంద నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశ స్థితి గతి మారిపోయిందన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగా నిలిచింది రాబోవు కాలంలో దేశం మరింత శక్తివంతంగా సురక్షితంగా ఆర్థికంగా ఎదగాలంటే మరొకసారి దేశంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రధానిగా ఉండాలని యావత్ భారతీయులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలిపారు. శుక్రవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలో వివేకానంద నగర్ దీనబంధు కాలనీ ఆల్విన్ కాలనీ లో చేవెళ్ల బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్, శేర్లింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నరేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీని ఓడించాలని దుష్ట శక్తులు అన్ని కలిసి బూటకపు కూటమిగా ఏర్పడి దేశ ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి ఎలాగైనా గెలవాలని కుట్రలు పన్నుతున్నారు ప్రజలు గమనించి ఇలాంటి దుష్టశక్తులకు దూరంగా ఉండి ఈ నెల 13వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో బీ జె పి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, అజయ్ కుమార్ (అజ్జు)భాగ్యలక్ష్మి, సతీష్ కుమార్, ప్రవీణ్ కుమార్, నాగార్జున, శంకర్, ముత్యాలు, సాయికిరణ్, కళ్యాణ్ కుమార్, జగదీష్ కుమార్, కిషోర్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్!!

● ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి ● నివాసితులలో భద్రతా భావాన్ని కలిగించడం ఫ్లాగ్ మార్చ్ లక్ష్యం ● రమేష్, గోదావరిఖని ఏసీపీ



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 10 (వార్తాప్రభ ప్రతినిధి)** నివాసితులలో భద్రతా భావాన్ని కలిగించడం ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యం అని అన్నారు గోదావరిఖని ఏసీపీ రమేష్. అతి త్వరలోనే జరుగనున్న లోక్సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా శుక్రవారం గోదావరిఖనిలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ, కళ్యాణ్ నగర్, అడ్డగుంటపల్లి, రమేష్ నగర్ వీధుల గుండా ఫ్లాగ్ మార్చుకొని సాగినది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని అన్నారు. ప్రజలు "శాంతియుత, స్వేచ్ఛ, న్యాయమైన ఎన్నికలకు సహకరించాలి అని కోరారు. కార్యక్రమంలో గోదావరిఖని 1 టౌన్ ఇన్ స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సిఆర్పిఎఫ్ కమాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ లచ్చక్క ఓట్లకి ఏమైనా ఇత్తాల్లా!!

◆ మా ఇంట్ల మొత్తం నాలుగు ఓట్లు ◆ ఇదేంది ఈ సారి మరి ఇంత తక్కువనా ◆ మా అత్తను ఊరి నుండి రప్పియాల్నా?? ◆ ఎన్నికలవేళ అమ్మలక్కల, అయ్యఅన్నల సిత్రమైన ముచ్చట్లు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ఓ లచ్చక్క ఓట్లకి ఏమైనా ఇత్తాల్లా. ఇలాంటి మాటలు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏ ఊరున చూసిన, ఏ వాడను చూసిన వినిపిస్తున్నాయి. ప్రచారమోళ్ళు ఇంటి ముంగటికి వస్తున్నారంటే చాలు వరాల స్వామి ప్రత్యక్షమైనట్లు ఫీల్ అయిపోతున్నారు ఓటర్లు. తెలిసిన ఏజెంట్లకు పార్టీ కార్యకర్తలకు, వాడలోని చిన్న చితకా లీడర్లకు ముందుగాల్నే మా ఇంట్ల మొత్తం నాలుగు ఓట్లు, మా ఇంట్ల మూడు ఓట్లు అని చెబుతూ భేరసారాలకు సిద్ధపడుతున్నారు. ఇక కొందరు రెండు అడుగులు ముందుకేసి మా అత్తమ్మ ఊర్లో ఉన్నది ఇస్తానంటే రప్పిస్తాను అని చెబుతున్నారు. ఓటుకు 500రూ, 1000రూ ఇత్తరా అని అడుగుతున్నారు. ఎవరో పుసుక్కున 300 అని చెబితే అయ్యో ఇదేంది ఈ సారి మరి ఇంత తక్కువనా అని గొనుగుతున్నారు. ఎన్నికలవేళ అమ్మలక్కల, అయ్యఅన్నల సిత్రమైన ముచ్చట్లు వింటే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నట్లుగా బాధ అనిపిస్తున్నది. నిజానికి డబ్బులు ఇచ్చే అభ్యర్థులది తప్ప, లేక డబ్బులు ఇస్తేనే ఓటు వేస్తామనే ఓటర్లది తప్ప అనే అంశం కోడి ముందా గుడ్డు ముందా అంటే చెప్పలేనటువంటి సమాధానం దీనికి వర్తిస్తుందని భావన కలుగుతున్నది. ఏది ఏమైనా ఓటర్ మహాశయులారా ఆలోచన చేసి ఓటు ప్రజాస్వామ్య హక్కుగా భావించి దేనికి లొంగకుండా నిస్వార్థంగా ఓటు వేయండి అంటూ సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ నడుస్తున్నాయి.

# కారు గుర్తుకే ఓటేసీ, బిఆర్ఎస్ పార్టీని గెలిపిద్దాం

● ఆల్విన్ కాలనీ డివిజన్ ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్



**కూకట్ పల్లి, మే 10 (వార్తాప్రభ)**:చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని 13 న జరిగే ఎన్నికల్లో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి ఆల్విన్ కాలనీ డివిజన్ ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు,వార్డ్ మెంబర్స్,కలిసి డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ చౌరస్తా వద్ద దర్గా మసీదు వద్ద శుక్రవారం ప్రార్థనలు ముగించుకుని బయటకు వస్తున్న ముస్లిం సోదరులకు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమంలో చిన్నోల శ్రీనివాస్, జిల్లా గణేష్, కైసర్ బై, ఫజల్, లాలన్, రాములు గౌడ్, కటిక రవి, రమేష్ సాగర్, సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# "సమాజంలో రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకువస్తా!"

● డాక్టర్ టీ .సేవకుమార్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి

**గుంటూరు టౌన్ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమాజంలో రాజకీయ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చి మంచి సామాజిక వ్యవస్థ నిర్మాణంకు కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి.సేవ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన తన మద్దతుదారులతో కలిసి గుంటూరు నియోజకవర్గం మొత్తం విస్తృతంగా పర్యటించారు. శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్న ,నగరం నడిబొడ్డన గల ప్రాంతాలు నేటికీ డ్రైనేజీ వ్యవస్థ లేక, సరైన రోడ్లు లేక అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే నగరంలోని ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .నీతి బద్ధమైన ప్రజాహిత ,పారదర్శక పాలన అందిస్తానన్నారు .ఓటర్లు వాస్తవాలను గుర్తించి చైతన్యవంతులై విజిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి మరింత సేవలు అందించే అవకాశం కల్పించాలని డాక్టర్ సేవకుమార్ ప్రజలను కోరారు. ప్రచారంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు పెళ్ళికూరు సురేందర్ రెడ్డి ,రమణబాబు అన్వేష్ బాబు ,అశోక్ ,అమీర్ తదితరులు పాల్గొన్నారు .



# కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించండి

● పర్వత సతీష్ కుమార్



**కూకట్ పల్లి, మే 10 (వార్తాప్రభ)**:శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ లోనీ పోచమ్మ బస్తి, మాధవరం కాలనీ లో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు బి.ఆర్.ఎస్.శ్రేణులు ప్రచారం నిర్వహించారు. 13వ తారీకు జరిగే ఎన్నికల్లో కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు షాద్ ముబారక్,కళ్యాణ లక్ష్మి, ఇంటింటికి నల్ల నీళ్లు,పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్ స్లిప్పులు పంచుతూ కారు గుర్తుపై ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ నీ అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంజీవ,అనిల్, మనోజ్,రాజకుమార్,వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ యాదవ్,ప్రవీణ్, వెంకటేష్,నరసయ్య,బిఆర్ఎస్ కార్యకర్తలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల గుండెచప్పుడు కృష్ణయ్య పై దాడి అమానుషం

● బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్, మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పై రాయి దాడి జరగటం అమానుషం, దీనికి నిరసనగా శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం దగ్గర బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ మరియు ఐక్యవేదిక సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాడుతున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మన బీసీ ముద్దుబిడ్డ అయినా ఆర్ కృష్ణన్న పై రాయి దాడిని పిరికిపంద చర్య అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని భేరి అన్నారు. బీసీలను చిన్నచూపు చూస్తూ బీసీలపై దాడులు చేయాలనుకునే వారికి బీసీలంతా ఐక్యమై పోరాటం చేస్తామని, తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ దాడికి నిరసనగా రాష్ట్రంలో, జిల్లాలలో, మండలాలలో గ్రామాలలో, వాడవాడలో బిసి నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలపాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు యాదయ్య, ఉమా శంకర్, తిరుపతయ్య సాగర్, రాజేష్, వెంకటేష్, దశరథ్, పాండు, రాము, మల్లేష్, రవి, సునీల్, రమేష్ మరియు బీసీ నాయకులు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ఈటల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి - ఈటల జమున



**కుత్బుల్లాపూర్ మే 10 (వార్తాప్రభ)** : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి పైప్ లైన్ రోడ్ జెడ్.ఆర్ ఐవోరీ అపార్ట్మెంట్ లో ఎన్నికల ప్రచారం లో భాగంగా అపార్ట్మెంట్ సభ్యులు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున,132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తార చంద్రారెడ్డి,బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహా రెడ్డి ఓటర్లను కోరారు.

# ఎడిటోరియల్

## చంద్రబాబుతోనే అంటున్న జగన్...!?

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన ప్రత్యర్థులను ఎంచుకోవడంలోనూ ఒక రకమైన విధానం అవలంబిస్తారు. ఆయన ఎక్కువగా ఎవరినీ పేరు పెట్టి కూడా సభలలో విమర్శించరు. ఆయన అలా విమర్శించే ఒకే ఒక్క పేరు చంద్రబాబు. ఆయన చంద్రబాబు మీదనే సూటిగా ధాటిగా విమర్శలు చేస్తారు. అది కూడా మొత్తం తన గంట ప్రసంగంలో చివరి పది నిముషాలు మాత్రమే.ఇదిలా ఉంటే తాజాగా ఒక ప్రముఖ టీవీ చానల్ జగన్ ని ఇంటర్వ్యూ చేసింది ఆ ఇంటర్వ్యూలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని పదే పదే ఎందుకు మీరు టార్గెట్ చేస్తారు అన్న ప్రశ్న జగన్ ని సూటిగా యాంకర్ అడిగారు. దానికి జగన్ ఇచ్చిన సమాధానం చూస్తే ప్రత్యర్థుల విషయంలో ఆయన వైపు నుంచి ఎలాంటి కొలమానాలు ఉంటాయన్నది అందరికీ అర్థం అయింది.తాను ఎపుడూ పెద్దగా పవన్ ని విమర్శించను అని జగన్ స్పష్టం చేశారు. తాను ఆయన గురించి చాలా తక్కువగా మాట్లాడుతాను అని కూడా చెప్పేశారు. తన ఫోకస్ ఎపుడూ చంద్రబాబే అని కూడా జగన్ స్పష్టం చేశారు. దీని అర్థమేంటి అంటే జగన్ తన ప్రత్యర్థిని ఎంచుకుని మరీ విమర్శిస్తారు అని.తాను విమర్శ చేసే ప్రత్యర్థి విషయంలోనూ ఆయన అనేక కొలమానాలు పాటిస్తారు అని. అందుకే జగన్ నోటి వెంట ఏ ఇతర నాయకుడి మీద కనీసం విమర్శలు ఉండవు. ఒకవేళ ఉంటే గింటే ఆయా సందర్భాల బట్టి ఒకటి రెండు సెటైర్లు మాత్రమే ఉంటాయి.ఇదంతా ఎందుకు అంటే జగన్ మంగళగిరికి ఎన్నికల ప్రచారానికి వచ్చారు. జగన్ ఎన్నికల ప్రచార సభలు అన్నీ ఒక ఎత్తు అయితే మంగళగిరి ఒక ఎత్తు అని అంతా అనుకుంటూ వస్తున్నారు. అక్కడ పోటీ చేస్తోంది నారా లోకేష్. టీడీపీకి భావి వారసుడు.అంతే కాదు అయిదు మంత్రిత్వ శాఖలను నిర్వహించిన వారు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి. చంద్రబాబు తరువాత టీడీపీకి అంతటి వారు. ఇక రేపటి రోజున టీడీపీ గెలిస్తే భావి సీఎం గా ఆయన పేరు కచ్చితంగా ఉంటుంది. మరి అలాంటి నారా లోకేష్ గురించి ఒక్క మాట కూడా విమర్శగా జగన్ చేయకపోవడం విశేషం.దాదాపుగా గంట సేపు మాట్లాడిన జగన్ చివరిలో అన్నదేంటి అంటే తాను ఓసీ క్యాండిడేట్ అయిన ఆళ్ల రామకృష్ణారెడ్డి ని పక్కన పెట్టి మరీ బీసీ మహిళ అయిన మురుగుడు లావణ్యకు టికెట్ ఇచ్చాను అని చెప్పారు. మంగళగిరి బీసీ సీటు. ఇక్కడకు పెద్ద వాళ్ళు చాలా మంది పోటీ చేయడానికి వస్తున్నారు. బీసీల సీటు అంటే గెలవవచ్చు అని వారు అనుకుంటున్నారు.కానీ అలా జరగకూడదు, బీసీలు అత్యధిక శాతం ఉన్న మంగళగిరిలో బీసీలే గెలవాలని జగన్ నినదించారు. చంద్రబాబు దగ్గర దోచుకో దాచుకో అన్నట్లుగా డబ్బులు చాలా ఉన్నాయి. ఆయన వాటిని జనాలకు పంచుతారు. అయితే ఆ డబ్బులు తీసుకోండి, వైసీపీకే ఓటు వేయండి అని జగన్ పిలుపు ఇచ్చారు. మొత్తానికి చూస్తే నారా లోకేష్ మీద ఒక్క కామెంట్ కానీ సెటైర్ కానీ లేకుండానే జగన్ సభను ముగించేశారు.ఇక జగన్ మరో ఎన్నికల సభ ఉంది. అది శనివారం పిఠాపురం లో జరగనుంది. ఈ సభలో కూడా జగన్ చంద్రబాబు మీదనే విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం వెచ్చిస్తారు అన్నది నో డౌట్. ఇక ఆ సీటులో పవన్ పోటీ చేస్తున్నారు. ఆయన పేరుకు బదులు దత్తపుత్రుడు లేదా ఒక రీల్ హీరో పోటీ చేస్తున్నారు అని ఒక్క మాటతో సెటైర్లు వేసి ముగించేసే అవకాశాలే ఉన్నాయని అంటున్నారు.మొత్తానికి చూస్తే జగన్ తన రాజకీయ ప్రత్యర్థిగా ఏపీలో చంద్రబాబునే ఎంచుకుంటున్నారు. ఆయన పేరునే పదే పదే మాట్లాడుతున్నారు. అది కూడా జగన్ స్ట్రాటజీయే అంటున్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి 10 ఏళ్లు కఠిన కారాగారశిక్ష ,జరిమానా

**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైనర్ బాలికని మాయమాటలుతో మభ్యపెట్టి అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు కఠినకారగార శిక్ష మరియు జరిమానాని విజయవాడ కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ మరియు పోక్సో స్పెషల్ కోర్ట్ ఇన్ చార్జ్ జడ్జి శ్రీ తిరుమల వెంకటేశ్వర్లు విధించారు.గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామ పరిదిలో నివసిస్తున్న ఫిర్యాదికి ఒక పాప, ఒక బాబు సంతానం ఉన్నట్లు, ఫిర్యాది వాళ్ళ బాలిక (16 సం.) విజయవాడ, సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రైవేట్ కళాశాల నందు చదువుతున్నట్లు, ఈ క్రమంలో 29.జులై 2016 తేదిన సదరు బాలిక ఇంటి నుండి కలశాలకు అని చెప్పి వెళ్లి సాయంత్రం అయినా కూడా ఇంటికి రాకపోవడంతో వెంటనే తండ్రి అయిన ఫిర్యాది కళాశాలకు వచ్చి విచారించగా మధ్యాహ్నం నుండే వెళ్లిపోయినట్లు తెలుసుకుని దగ్గర లోని బంధువులను విచారించగా రాలేదని తెలియడంతో వెంటనే ఫిర్యాది సూర్యారావుపేట పోలీసు స్టేషన్ లో కళాశాలకు వచ్చిన బాలిక కనిపించడం లేదని గతంలో ఒకసారి బాలికను తీసుకువెళ్ళిన దెందులూరు గ్రామానికి చెందిన తానికొండ పవన్ కుమార్ అనే యువకుడిపై అనుమానం ఉందని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. సదరు ఫిర్యాదుపై సూర్యారావుపేట పోలీసులు గర్ల్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు. దర్యాప్తులో బాగంగా విచారిస్తున్న సమయంలో సదరు యువకుడే మాయమాటలు చెప్పి కళాశాల నుండి ఏలూరులో అతని మిత్రుడి ఇంటికి తీసుకువెళ్ళినట్లు, అక్కడ సదరు బాలికకు పెళ్లి చేసుకుంటాను అని మాయమాటల చెప్పి అత్యాచారం చేసినట్లు తెలియడంతో వెంటనే సదరు మిస్సింగ్ కేసును పొక్సో యాక్ట్ కేసుగా ఆల్టర్ చేయడం జరిగింది.ఈ ఘటనపై అప్పటి సూర్యారావు పేట ఇన్స్పెక్టర్ జి.వి.వినయ్ మోహన్ దర్యాప్తు చేసి 17.ఆగస్టు.2016 తేదిన నిందితుడైన ఏలూరు జిల్లా, దెందులూరు గ్రామానికి చెందిన తానికొండ పవన్ కుమార్ (19 సం.) ని అరెస్ట్ చేసి చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడిపై నేరం ఋజువైనందున శుక్రవారం విజయవాడ పొక్సో కోర్టు ఇన్ చార్జ్ జడ్జి శ్రీ తిరుమల వెంకటేశ్వర్లు గారు నిందితుడు దెందులూరు గ్రామానికి చెందిన తానికొండ పవన్ కుమార్ 10 సంవత్సరాలు కఠినకారాగారా జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గుజ్జుల నాగి రెడ్డి , అప్పటి సూర్యారావు పేట ఇన్స్పెక్టర్ శ్రీ జి.వి.వినయ్ మోహన్ , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ , సిబ్బంది పర్యవేక్షణలో 14 మంది సాక్షులను విచారించడం జరిగింది.

## పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనాను 15వేల ఆధిక్యంతో గెలిపిస్తాం

- బీజేపీ నేత బుల్లా విజయ కుమార్



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరిని 15 వేల మెజారిటీతో గెలిపించుకుంటామని బీజేపీ నేత బుల్లా విజయ కుమార్ అన్నారు. బీజేపీ ఎన్నికల కార్యాలయంలో మీడియాతో శుక్రవారం మాట్లాడారు. వైసీపీ ఆవిర్భావం నుంచి తాము పార్టీ వృద్ధి కోసం ఎంతో శ్రమించానని, అయితే తర్వాత పార్టీ లోకి వచ్చిన వారికి కీలక పదవులు ఇచ్చి తనను అవమానించారని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే ఆత్మాభిమానం చంపుకోలేక తాను తన క్యాడర్ బీజేపీలో చేరామని తెలిపారు. రెండు డివిజన్లలో తాను కార్పొరేటర్ గా గెలిచి ప్రజల మన్ననలు పొందానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ మైనారిటీ, బీసీ వర్గాల్లో తనకు వున్న ప్రజాదరణతో సుజనా చౌదరిని కనీసంగా 15వేల మెజారిటీతో గెలిపించుకుంటామని విజయ్ కుమార్ తెలిపారు.

## ఇండియా కూటమి సీపీఐ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి కోటేశ్వరరావు విజయంతోనే బీసీలకు మేలు

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థికి బీసీ సంఘాల ఐక్య మద్దతు




**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వెనుకబడిన కులాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా ఇండియా కూటమి సీపీఐ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి జి కోటేశ్వరరావు విజయంతోనే బీసీ వర్గాలకు మేలు జరుగుతుందని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుద్ధవరపు వెంకట్రావ్ అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి గుమ్మిడిదల కోటేశ్వరరావుకు బీసీ సంఘాల ఐక్య వేదిక మద్దతు ప్రకటిస్తుందన్నారు. గతంలో విద్యార్థి నాయకుడుగా, కార్మిక సంఘ నాయకుడి పని చేసిన కోటేశ్వరరావు విజయవాడ నగరంలో కార్పోరేటర్‌గా ప్రజలకు సేవలు అందించారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిబద్ధతో పని చేసే ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించటం ద్వారా వెనుకబడిన వర్గాల గొంతుకను చట్టసభల్లో ప్రస్తావించి ఆయా వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని చెప్పారు. పశ్చిమ నియోజకవ్గంలో స్థానికుడ్కెన ఆయన బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటారన్నారు. ముఖ్యమంగా నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ నిస్వార్ధ ప్రజాసేవకుడ్కెన కోటేశ్వరరావుతోనే సాధ్యం అవుతుందన్నారు. వ్యాపార వర్గాలకు చేదోడువాదోడుగా ఉంటాడన్నారు. ముస్లిం మైనార్టీలు, వెనుకబడిన వారు ఉండే ఈ నియోజకవర్గం అభివృద్ధి సీపీఐ అభ్యర్థితోనే సాధ్యం అన్నారు. బీసీల్లో అన్ని సంఘాలు కోటేశ్వరరావు గెలుపుకు కృషి చేయాలని కోరారు. బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నంబరు 5 వద్ద 'కంకి%-%కొడవలి' గుర్తుపై ఓటు వేసి కోటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల ఐక్యవేదిక విజయవాడ నగర అధ్యక్షులు భర్తవరపు దుర్గాప్రసాద్, నాయకులు చిత్రాతిపల్లి వెంకటేశ్వరరావు(అగ్నికులక్షత్రియ), నగర మాజీ కార్యదర్శి మోకా దుర్గారావు (చిన్న), యాదవ సంఘం నగర కార్యదర్శి బొమ్మిడి వాసుదేవరావు యాదవ్, దళిత సంఘం నాయకులు వై.జోసుఫ్, ఏపీ రజక వృత్తిదార్ల సంఘం ఎన్టీఆర్ జిల్లా నాయులు రాచాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమను రాష్టంలో నే అభివృద్ధి లో ఆదర్శంగా నిలుపుతా

- ఎన్నికల ప్రచారంలో ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని ఏపీలోనే ఆదర్శంగా మారుస్తానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి మరోసారి స్పష్టం చేశారు. ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. శుక్రవారం ఉదయం బుద్దా వెంకన్న, నాగుల్ మీరాతో కలిసి కాళేశ్వరరావు మార్కెట్, హోల్ సేల్ పూల మార్కెట్ వాణిజ్య సముదాయాలలో పర్యటించారు. స్థానిక వ్యాపారస్తులు, ముఠా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాను గెలిచిన తరువాత పూల మార్కెట్ ను ఆధునీకరించి అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో వ్యాపారస్తుల అభివృద్ధిని ముఠాకూలీల సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకపోగా అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారారని సుజనా విమర్శించారు. కూటమితోనే ఏపీ అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన తనకు సొంత జిల్లాపై అవగాహన ఉందని ప్రచారంలో అనేక సమస్యలు తన దృష్టికి వస్తున్నాయని వాటన్నింటినీ పరిష్కరించి విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. సంపద సృష్టించే విధంగా కూరగాయలు, పూల మార్కెట్లను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యానికి ఈ నియోజకవర్గంలో ఉన్న అనేక సమస్యలే నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా సుజనా పర్యటించారు. కొండలు, గట్లు ఎక్కి ఇంటింటికీ వెళ్ళి ప్రజలను కలిశారు. మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల దుస్థితిని సుజనాకు ప్రజలు వివరించారు. 22 డివిజన్లలో కార్యాలయాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని సుజనా చెప్పారు. అలాగే వ్యాపారులు, ముఠా కార్మికుల ఇబ్బందులను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రచార ఆర్భాటమే తప్ప...పని చేయాలనే తపన వైసీపీ నేతలకు లేదని దుయ్యబటారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హోల్ సేల్ పూల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండు అశోక్, ఉపాధ్యక్షుడు సయ్యద్ రఫీ, టీడీపీ క్లస్టర్ ఇన్ చార్జ్ పల్లంటి గంగ, రౌతు తారక శ్రీనివాస్, మాత శివ, పైడి రాము, కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజ రయ్యారు. ఆ తర్వాత తుమ్మలపల్లి వారి కళాక్షేత్రం వద్దనున్న వీరబాబు స్వామివారి ఆలయాన్ని సుజనా చౌదరి సందర్శించారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సుజనాకు ఆలయ అధ్యక్షుడు కె.జనార్దన్ రావు, కోశాధికారి బసవరాజు స్వాగతం పలికారు.



## ఇంద్రకీలాద్రి పై అత్యంత వైభవముగా మహాలక్ష్మి యాగం



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై శుక్రవారంఅక్షయ తృతీయ సంధర్భముగా కొండపైన, శ్రీ లక్ష్మీ గణపతిస్వామి వారి ఆలయం, చిన్న రాజగోపురం వద్ద శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తి వద్ద ఏర్పాటు చేసిన యాగశాల యందు ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు సమక్షంలో వైదిక సిబ్బంది మరియు అర్చక బృందంచే వేదపండితుల వేదమంత్రోచ్చారణాల నడుమ శాస్త్రోక్తముగా శ్రీ మహాలక్ష్మీ యాగము నిర్వహించి పూర్ణహుతి సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు దంపతులు పాల్గొన్నారు. ఈ మహాలక్ష్మీ యాగంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. మరియు ఆలయమునకు విచ్చేసిన భక్తులు యాగమును విశేషముగా తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ , సహాయ కార్యనిర్వాహనాధికారి వార్లు, వైదిక కమిటీ సభ్యులు మరియు అర్చక సిబ్బంది, వేదపండితులు మరియు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## లింగ వివక్షత, కులతత్వంపై 1200 శతాబ్దంలోని పోరాడిన శ్రీ మహాత్మ బసవేశ్వరుడు



**శేరిలింగంపల్లి,మే 10 (వార్తాప్రభ)**:లింగవివక్షత, కులతత్వం పై 1200 వ శతాబ్దాలలో పోరాడిన గొప్ప మహనీయుడు శ్రీ మహాత్మా బసవేశ్వరుడు అని శేరిలింగంపల్లి వీరశైవ లింగాయత్ సభ్యుడు , తెలంగాణ హాకీ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు.మహాత్మా బసవేశ్వరుడి 891 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు శుక్రవారం చందానగర్ హుడాకాలనీ లో కొండ విజయ్ కుమార్ నిర్వహించారు.ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు.స్వర్గం ఏక్కడో లేదని మానవుడు తాను చేసే పనిలో ఉంటుందని సమాజం పెద్దలు తెలిపారు.అనంతరం పలువురు మహిళలకు చీరలను అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఆద్యక్షుడు శివశంకర్, మల్లిఖార్దున శర్మ,శివకుమార్ , రవి అప్ప, ఉమేశ్,మల్లి ఖార్జున్,మధు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనాను గెలిపించుకుంటాం

- నగరాల కులస్తుల నేతలు రాంపిళ్ళ శ్రీనివాసరావు, పిల్లా శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరిని అత్యధిక మెజారిటీ గెలిపించుకుంటామని నగరాల సామాజిక వర్గ నేతలు తెలిపారు. బీజేపీ ఎన్నికల కార్యాలయంలో నగరాల సంఘ నేతలు రాంపిల్ల శ్రీనివాసరావు, పిల్లా శ్రీను, బాయన శేఖర్ బాబు, బాయన అచ్యుత రావు, గుజ్జారీ అమర్ తదితరులు మీడియాతో మాట్లాడారు. పశ్చిమానికి సరైన అభ్యర్థిగా సుజనాను భగవంతుడే పంపించారని, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన కంకణ బద్ధులయి ఉన్నారని రాంపిల్ల శ్రీను అన్నారు.మౌలిక వసతుల కల్పన కు సుజనా తన ప్రణాళికను వివరించాక వెస్ట్ కు ఆయనే సరైన నాయకుడిగా తాము గుర్తించామని తెలిపారు. సుజనాను భారీ మెజారిటీ గెలిపించుకునేందుకు నగరాల సామాజిక వర్గం తీర్మానించుకుందని తెలిపారు. సైకో జగన్ పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. పిల్లా శ్రీను మాట్లాడుతూ నగరాలకు కళ్యాణ మండపానికి వేయి గజాల స్థలం కోరితే సుజనా అంగీకరించారని, తమ దేవస్థానం అభివృద్ధికి కూడా ఆయన కృషి చేస్తానని చెప్పారనీ ఈ కారణంగా సుజనాని గెలిపించేందుకు తాము అందరం నిర్ణయించుకున్నామని శ్రీను తెలిపారు.

## పోతిన వెంకటేశ్వరరావు తనయుడు అవినాష్ ఆధ్వర్యంలో సుజనా చౌదరి తరుపున ఎన్నికల ప్రచారం





**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆనాటి తరం,నేటి యువతరం,అంతా కలిసి ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి గెలుపు కోసం అలుపెరగని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మహామహులు సీనియర్ రాజకీయ నాయకులు సైతం సుజనా చౌదరిపై ప్రగాఢ విశ్వాసంతో బీజేపీ లో ఒక్కసారిగా వలసలు వెల్లువెత్తుతున్న విషయం తెల్సిందే. సీనియర్ రాజకీయ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు తనయుడు పోతిన అవినాష్ మిత్ర బృందాలు సుజనా చౌదరి గెలుపు కోసం ప్రచారంలో దిగారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టిడిపి జనసేన బలపరిచిన బిజెపి కూటమి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజన) చౌదరి గెలుపు కొరకు బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు తనయుడు బిజెపి యువనాయకులు పోతిన అవినాష్ 53వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గంలో సుజనచౌదరి గెలిస్తే ముఖ్యంగా యువతకు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని అలానే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. సంక్షేమ పథకాలు అనేవి వైసీపీ ప్రవేశపెట్టినవికాదని సంక్షేమ పథకాలు ఇందిరాగాంధీ ప్రభుత్వం నుంచి ఉన్నవని, జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఇచ్చినట్టే ఇచ్చి ప్రజల నడ్డి విరచడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి కనుచూపు మేరలో కనిపించకుండా చేశారన్నారు. రాష్ట్రాన్ని 30 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లిపోయారని అవినాష్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రేఖపల్లి శ్రీను, పిళ్ళా శ్రీకాంత్, బాకీ ప్రసన్న, బిజెపి యువనాయకులు పోతిన అనిల్, బెవర గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సుజన

- ఆర్థిక నేరగాడికి ఓటు వేయవద్దు
- మీడియా సమావేశంలో జై భీమ్రావు భారత్ పార్టీ పశ్చిమ అభ్యర్థి పరసా సురేష్




**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బిజెపి అభ్యర్థి సృజనా చౌదరి పై తీవ్రమైన ఆరోపణ చేశారువిజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడనిబీసీలకు రావలసిన సీటుని ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ దగ్గర 50 కోట్లు రూపాయలకి సీటు కొనుక్కొని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ,పేద వర్గాల ప్రజలకు డబ్బు ఆశ చూపి ప్రలోభాలకు గురి చేస్తూ,వైయస్సార్ సిపి, గల్లి నాయకుడికి లక్ష రూపాయలు నుండి కార్పొరేటర్ కు 50 లక్షల వరకు ఇస్తున్నాడని డబ్బు మదంతో కులాహంకారంతో ప్రజలను భయపెడుతూ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నాడని. సుజనా చౌదరి కి దమ్ముంటే డబ్బు ఇవ్వకుండా, ప్రజల మనసు లో స్థానం సంపాదించి గెలువు అంతేగానీ డబ్బు మదంతో కులహంకారంతో ప్రజల్ని ఆశ పెట్టి, భయపెట్టకు ఇటువంటి అవినీతి పరుడుని తరిమి తరిమి కొట్టాలని ఇలాంటి బ్యాంకు దోపిడీదారున్ని నమ్మకండిఅని. సాయంత్రం అయితే పశ్చిమ నియోజకవర్గం నుండి వెళ్ళిపోతాడు, కానూరు లో రెండు ఎకరాల విలాసమేతమైన విల్లా లోకి. ఉదయం టిఫిన్ దగ్గర నుంచి మధ్యాహ్నం భోజనం వరకు ఫైవ్ స్టార్ హోటల్ నుంచి తెప్పించుకుంటాడు, ఇటువంటి వ్యక్తి పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి గురించి, సమస్య గురించి, ప్రజల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పరసా సురేష్ అన్నారు. ఓటుకు 3వేలు ఇస్తున్నాడని,ప్రతి ఒక్క ఓటర్ తీసుకోండి ఆ డబ్బంతా 6వేలు కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టి పేద ప్రజల దగ్గర దోచుకున్న డబ్బే. ఈ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని మోడీతో ఒప్పందం కుదుర్చుకున్న జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు సిటు ఇచ్చినట్టు ఇచ్చి రెండవసారి మైనార్టీలను మోసం చేసిన జగన్. కావున ప్రజలు ఆలోచించి ఓటు వేయమని మనవి జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ బలపరిచిన అభ్యర్దిని స్థానికుడిని సామాన్యుడిని అయిన నాకు కోటు గుర్తు కే మీ ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రార్థన ఇటువంటి అవినీతి పరుడు అయిన సుజనా చౌదరి నీ తరిమి తరిమి కొట్టాలని విలేకరుల సమావేశంలో పరసా సురేష్ అన్నారు.

# రాష్ట్ర మెకానికుల కార్పొరేషన్ కోసం కృషి చేస్తా!!!

- మచిలీపట్నం జనసేన పార్లమెంటు అభ్యర్థి బాలసౌరి!!!



**మచిలీపట్నం మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెకానిక్ ల సంక్షేమం కోసం రాష్ట్ర మెకానికల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరీ అన్నారు. మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం మెకానికులు ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాల సౌరికి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర కు తమ యొక్క మద్దతును తెలియజేస్తూ వారు కోరికలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాలసౌరి మాట్లాడుతూ త్వరలోనే బందరు పోర్టు రేపల్లె రైలు మార్గం ఏర్పాటు జరుగుతుందని మెకానికులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. మచిలీపట్నంలో మెకానిక్ ల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని కూడా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మెకానిక్ లు కూటమి అభ్యర్థులకు తమ మద్దతు తెలియజేస్తారని, మెకానికల్ సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. మచిలీపట్నం టూ వీలర్ మెకానిక్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి శివ నాగేంద్రం, ఉపాధ్యక్షులు గడ్డం చిన్న శివయ్య, కార్యవర్గ సభ్యులు గుడిసె వెంకటరమణ, రాసమ్ శెట్టి సాంబశివరావు కొల్లా వెంకట రాంబాబు ఇతర మెకానికులు పాల్గొన్నారు. అసోసియేషన్ తరపున అభ్యర్థులు ఇరువురికి శాలువాలు కప్పి మెకానికులు బైక్ ర్యాలీతో రోడ్ షోలో పాల్గొన్నారు

# క్యామ గెలుపుకై పైళ్ల శేఖర్ రెడ్డి ప్రచారం..



**వలిగొండ:మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కై మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ టెంపుల్ దేవస్థానంలో కొబ్బరికాయ కొట్టి మెయిన్ రోడ్ పై షాప్ టు షాప్ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి నియోజవర్గము ఇంచార్జ్ నంద్యాల దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి ప్రజల ఓటర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అనేక పథకాలను ఓటర్లకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో అభివృద్ధిగా ముందుకు కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టాలని భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తు సీరియల్ నెంబర్ 2 కు ఓటు వేసి అత్యధికం మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి,సురకంటి వెంకటరెడ్డి,మొగుళ్ల శ్రీనివాస్,ఎంపిటిసి పల్సం రమేష్,పట్టణ అధ్యక్షుడు అఫ్రోజ్,దేగల పాండు మద్దెల మంజుల,ఐటిపాముల సత్యనారాయణ,పోలెపాక సత్యనారాయణ,పల్సం రాజు,ఎడవల్లి శాంతి కుమార్,బల్గురి నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమలో నియోజకవర్గం 55 డివిజన్ నుండి 50 మంది మైనారిటీ మహిళలు తెదేపా చేరిక

- దనేకుల వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. ఎస్ బేగ్ పార్టీ కండువా వేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానం



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వించిపేట లోని బేగ్ కార్యాలయం. లో కంసాలిపేటకు చెందిన, షేక్ చోటా, భాష,కనిముల్లా, నన్ని, మున్ని, నజీనా, నెహముద్దీన్, సాజిద్,ఖుషిద ఫాతిమా, సుమారు 50 మంది కీ పార్టీ కండువా వేసి సాధారణంగా తెదేపా పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశిస్తూ బేగ్ మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి రావాలని ముఖ్యం గా మైనారిటీ మహిళలు ముందుకు రావడం అనేది హర్షించదగిన విషయమని అన్నారు.రేపు 13వ తేదీ ఉదయం ఆరు గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, 75శాతానికిపైగా పోలింగ్ జరిగేలా ఓట్లేయాలని విజయవాడ పార్లమెంటు అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న కేశినేని శివనాద్ (చిన్ని) ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి కమలం గుర్తు పై బీజేపీ అభ్యర్థి గా యలమంచిలి సత్యనారాయణ చౌదరి కి (సుజనా చౌదరి) మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించే దిశగా కృషి చేయాలని సూచించారు , ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ కరినిర్వ కార్యదర్శి బోరా కనకారావు ,మాజీ డివిజన్ అధ్యక్షులు సంధక. సురేష్, డివిజన్ కార్యదర్శి పెద్దిన శ్యామ్తదితరులు పాల్గొన్నారు.

# కామినేని విజయమే లక్ష్యంగా పనిచేస్తున్న వడుపు ప్రసాద్.



**కైకలూరు మే 10 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, వదర్లపాడు గ్రామం జనసేన నాయకులు వదర్లపాడు గ్రామస్తులు వడుపు ప్రసాద్ కుటమి ఎన్డీఏ అభ్యర్థి మాజీ మంత్రి కామినేని గెలుపు కోసం, వదర్లపాడు, నర్సాయిపాలెం గ్రామాలలో పర్యటించి, గడపగడపకు వెళ్లి కూటమి అభ్యర్థి మాజీ మంత్రి కామినేని గెలిపించాలని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే మాజీమంత్రి కామినేని శ్రీనివాస్ ను గెలిపించాలని కోరారు. జనసేన నాయకులు వడుపు ప్రసాద్ తో పాటు వదర్లపాడు, సీతనపల్లి, నర్సాయిపాలెం గ్రామస్తులు బిజెపి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు కామినేని శ్రీనివాస్ అభిమానులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నైతికత, నిష్పక్షపాతం, నిజాయితీ కీలకం

- ఎన్నికల నిర్వహణలో ప్రతి దశా కీలకమే
- శిక్షణ ఐపీఎస్ అధికారులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అధికారులకు విధుల నిర్వహణలో నైతికత, నిష్పక్షపాతం, నిజాయితీ కీలకమని.. అదే విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహించడంలో ప్రతి దశా కీలకమేనని.. కచ్చితమైన విషయ పరిజ్ఞానం, స్పష్టమైన అవగాహన ద్వారా ఎన్నికలను విజయవంతం చేయొచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఈ నెల 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు, వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవడంలో భాగంగా జిల్లాకు వచ్చిన ఎనిమిది మంది 2023 బ్యాచ్ శిక్షణ ఐపీఎస్ అధికారులు శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్‌తో కలిసి శిక్షణ ఐపీఎస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రం, జిల్లాకు సంబంధించిన భౌగోళిక, ఆర్థిక, సామాజిక విశిష్టతలను వివరించారు. అదే విధంగా ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల దగ్గరి నుంచి కౌంటింగ్ ముగిసి, ఫలితాలు వెల్లడించే వరకు దశల్లోని కీలక అంశాలను కలెక్టర్ డిల్లీరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్షుణ్నంగా వివరించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి కాన్సెప్ట్ పైనా పరిజ్ఞానం పెంపొందించుకోవడం, సరైన విధంగా అమలు చేయడం ద్వారా ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయొచ్చని పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ క్రియాశీలత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎక్స్‌పెండిచర్ సెన్సిటివ్ నియోజకవర్గాలు (ఈఎస్‌సీ), ప్రలోభ రహిత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు వీలుకల్పించే ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అమలు, సీ-విజిల్ యాప్, బ్యాలెట్ రూపకల్పన, ఈవీఎం మేనేజ్‌మెంట్, శాంతిభద్రతలు, పోలింగ్ స్టేషన్లు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్‌లు వద్ద భద్రత, పోలింగ్ దశలు, పోలింగ్ కేంద్రాల్లో పీవో, ఏపీవోలు, ఓపీవోలతో పాటు వెబ్‌క్యాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రోఅబ్జర్వర్లు వంటి సీఏపీఎఫ్ యేతర చర్యలు తదితరాలను వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల విషయంలో ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అంశాలను కలెక్టర్ డిల్లీరావు చాలా స్పష్టంగా వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశాన్నీ చాలా స్పష్టంగా వివరించిన కలెక్టర్ డిల్లీరావుకు శిక్షణ ఐపీఎస్‌లు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తు వృత్తి జీవితంలో ఈ అంశాలు తమకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# మాదిగలకు అన్ని వేళలా అండగా ఉంటా

- మందకృష్ణ సోదర సమానుడు ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి






**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాదిగలకు అండగా నిలబడి వారిని అత్యున్నత స్థానానికి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. సుజనాకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ శుక్రవారం ప్రైజర్ పేట నుంచి చిట్టినగర్ మీదుగా మిల్క్ ప్రాజెక్టు వరకు రోడ్ షో లో పాల్గొన్నారు. మిల్క్ ప్రాజెక్ట్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మాదిగల ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. మందకృష్ణ తనకు సోదరుడితో సమానమని, తామిద్దరి మధ్య 25 ఏళ్ల అనుబంధం ఉందని సుజనా చెప్పారు. రాజకీయంగా ఎన్నో అవకాశాలు వచ్చినా, జాతి హితం కోరి ఉద్యమ బాటలోనే మందకృష్ణ పయనిస్తున్నారని ప్రశంసించారు. మందకృష్ణకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎప్పుడు అండగా ఉంటానని సుజనా చెప్పారు. కూటమి అధికారంలోకి రాగానే మాదిగల సమస్యలను పరిష్కరించి, అన్ని రంగాల్లో ఉన్నత స్థానానికి తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటానని సుజనా హామీ ఇచ్చారు. ఎన్డీఏ కూటమికి ఎంఆర్ పీఎస్ మద్దతు ఇవ్వటం శుభ పరిణామం అన్నారు. వైసీపీ పాలనలో ఎస్సీ వర్గ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారంటూ, మోదీ-చంద్రబాబు హయాంలో మాదిగలకు మేలు జరిగిందని తెలిపారు. ఏపీ ప్రజలకు శాపంగా మారిన జగన్ ను ఇంటికి పంపాలని సుజనా పిలుపునిచ్చారు.

## సుజనాకు మాదిగలు అండగా నిలబడాలి -మందకృష్ణ మాదిగ

మాదిగల సంక్షేమాన్ని కాంక్షిస్తూ అనేక సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఎదుగుదలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న సుజనా చౌదరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మందకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ ఎన్డీయే కూటమితోనే సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని తెలిపారు. జగన్ పాలనలో దళితులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకి జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాలన్నారు. చంద్రబాబు హయాంలో మాదిగలకు మేలు జరిగిందని, మోదీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని అన్నారు. వైసీపీ పాలనలో విద్యా ఉద్యోగం సంక్షేమం రాజకీయంగా దళితులకు అన్యాయం జరిగిందని మండిపడ్డారు. సుజనా చౌదరి పెద్దన్న తో సమానం అని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తున్న సుజనాని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణకు సహకరిస్తామన్న ఎన్డీయే కూటమికి తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్ చార్జ్ బుద్దా వెంకన్న, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెరెల్లి ఎలీషా, తుపాకుల రమణమ్మ, లింగాల నరసింహులు, కోటా డానియేలు, కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# నాసిరక నిత్యవసర వరుసలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- తినలేక పస్తులు ఉంటున్నాం అంటున్న విద్యార్థులు
- ప్రిన్సిపల్ కంప్లైంట్ చేసిన పట్టించుకోని ఖమ్మం ఆర్సిఓ
- ఆందోళనకు గురవుతున్న తల్లిదండ్రులు





**భద్రాద్రి కొత్తగూడెం మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మణుగూరు,నాసిరక నిత్యవసర వరుసలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి అన్నం పరబ్రహ్మం తో సమానం అన్నం ముద్దలు ముద్దలుగా ముక్క వాసనతో ఉన్న అన్నాన్ని తినలేక పస్తులు ఉంటున్నామని నిత్యవసర వరుసలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ను వ్యవస్థను రద్దు చేయాలని అంటున్న విద్యార్థులు మణుగూరు మిట్టగూడెం గ్రామపంచాయతీలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల లో పస్తులు ఉంటున్నాముంటున్న విద్యార్థులు కాలేజీలో సరైన పౌష్టిక ఆహారం లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన కాలేజ్ ప్రిన్సిపల్ కి ఫిర్యాదు చేయగా ప్రిన్సిపల్ సంబంధిత అధికారి ఖమ్మం రీజినల్ ఆఫీసర్ టి, వెంకటేశ్వర రాజుకు ఫిర్యాదు చేయగా నామమాత్ర తనిఖీ చేసినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా తల్లిదండ్రులు డిగ్రీ కాలేజీలో ముక్క వాసన వచ్చే బియ్యం నాణ్యత పాటించకుండా వండడంతో ముద్దుల ముద్దలుగా ముక్క వాసనతో ఉన్న అన్నం నీళ్ల చారుతో భోజనాలు పెడుతున్నారని వాపోతున్న విద్యార్థులు ఆరోగ్యాలకు గురవుతున్నారని అంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశామని నామవాత్ర తనిఖీతో సరిపెడుతూ తనిఖీ చేసి చర్యలు తీసుకోకుండా ఉన్నారని ఆవేదన చెందుతున్నారు ఇకనైనా మెరుగైన భోజనం ఏర్పాట్లు చేయాలని డిమాండు చేశారు జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని అన్నారు

# కేతనకొండ లో కూటమి అభ్యర్థి వసంత కు ఆత్మీయ స్వాగతం

## ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన



**ఇబ్రహీంపట్నం మే 10(వార్తా ప్రభ ప్రతినిధి):**- మండలం కేతనకొండ గ్రామంలో శుక్రవారం సాయంత్రం మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలిపారు. ప్రచారంలో భాగంగా వసంత కృష్ణ ప్రసాద్కు విశ్వ స్పందన లభించడం.. నూతన ఉత్సాహం ఇచ్చిందని చెప్పాలి..పాదయాత్ర చేస్తూ గ్రామంలోని పలు వీదుల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి అశీర్వదించగా యువత ర్యాలీగా ముందుండి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని పలు దేవాలయాల్లో గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఆయన వెంట మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) స్థానిక నాయకులు, మహిళలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక జనసేన, బిజెపి, తెలుగుదేశం నాయకులతో కలిసి గ్రామం లోని ప్రధాన వీధుల్లో పాదయాత్ర చేస్తూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ముందుకు సాగారు.

# హేట్సాఫ్ కుమారి బత్తిన సరిత.



## నీవంటియువతరమే దేశభవిష్యత్తుకు ఆశాదీపాలు.

సోమవారం మే6 న సైలెంట్ గా గుడివాడలో జాతీయ స్థాయిలో నాట్య ప్రదర్శన పోటీలు జరిగాయి. లికళాజ్యోతి నాట్య సమ్మేళనం 2024 పేరుతో గుడివాడలోని శివజ్యోతి నాట్యాలయం గురువు కుమారి సరిత ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆమె కృషిని ప్రోత్సాహించిన కొందరు పెద్దలు నిజంగా పెద్దమనసు చాటుకున్నారు. అంతకు మించి నాట్యం నేర్చుకుంటున్న పిల్లల తల్లులు తాముగా తలమునకలై గొప్ప జాతీయ స్థాయి ఈవెంట్ ను సున్నితంగా, సునాయాసంగా విజయవంతంగా నడిపించేశారు. అనుకోని అతిథిగా హాజరైన నాకు గొప్ప కనువిప్పు కలిగింది. కండలు తిరిగిన మొనగాళ్లు చెమటలు కక్కే కార్యక్రమాన్ని మన గుడివాడ గర్వించేలా ఓ అమ్మాయి తన మేనేజ్మెంట్ స్కిల్స్ తో సూపర్బ్ గా తీర్చిదిద్ది శభాష్ అనిపించుకుంది. ఈ కార్యక్రమంలో ఏకంగా కేంద్ర ప్రభుత్వ జాతీయ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డాక్టర్ ఎస్.పి.. భారతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు చింతా రవి బాలకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ , శ్రీమతి రేవతి ప్రసాద్ ఆత్మీయ అతిథులుగా హాజరై బహుమతి ప్రదానం చేశారు. అమ్మ కన్స్ట్రక్షన్ అధినేత మాటూరి రంగనాథ్, ఆర్కే ఆర్థోపెడిక్ హాస్పిటల్ డాక్టర్ పిన్నమనేని ప్రశాంత్ , శ్రీమతి యార్లగడ్డ తదితరులు ఆర్థిక సహాయం అందించారు. డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది), వంగా శ్రీనివాస్ (వంశీ), వసుధ, వంగిపురపు రాఘవాచారి, నవీన్ తదితరులు ప్రసంగించారు. పిల్లలు ప్రదర్శించిన పటు నాట్య ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయి. అలంకృత ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమం నేటి తరాన్ని మనం ఎలా తయారు చేయాలో ఒక దిశా నిర్దేశం చేసింది నాట్య గురువు కుమారి సరిత.

నాట్యం ఓ సంపూర్ణ విద్యాభ్యాసం:
వాగార్థా వివసంప్రొక్తౌ వాగర్థ ప్రతిపత్తయే
జగతఃపితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ

వాక్కు దాని అర్థం ఎలా విడదీయలేనివో పార్వతీ పరమేశ్వరులు కూడా అలా విడదీయలేని అర్ధనారీశ్వర రూపం. అలాంటి జగతికే తల్లిదండ్రులైన ఆ ఆది దంపతులకు నా ప్రియ వందనం. ఈ భావాన్ని మాటలలో చెప్పడం కంటే.. సంగీతం,సాహిత్యం,గాత్రం,వాయిద్యం, ఆహార్యం, శిల్పం, అభినయంతో కూడిన తాదాత్మ్యకత నింపుకున్న చక్కని కూచిపూడి నాట్యరూపంలో తిలకించితే..

మనసు ఎంతైనా చల్లబడుతుంది.

అలాంటిది దాదాపు 200 మంది పిల్లలు వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ జాతీయ స్థాయి పోటీలలో తమ నాట్య వైభవాన్ని రసవత్తరంగా ప్రదర్శించి బహుమతులు అందుకున్నారు. తమ పిల్లలను అలా తీర్చిదిద్దాలని సంకల్పించిన వారి తల్లిదండ్రులు ధన్యులు. సంవత్సరాల తరబడి సాధన చేయాలి ఈ కూచిపూడి నాట్యం. చదువు చదువే. అదనంగా తమ వినోద సమయాన్ని కాదని ఈ నాట్య విద్యను అభ్యసించాలి పిల్లలు. పిల్లలను అంటిపెట్టుకుని పెద్దలు వారి వెనుక ఉండాలి. నిజానికి ఈ విద్య గురించి పిల్లలకు తెలియదు. అందుకే ఈ విద్యలో చేర్పించిన తల్లులే మన సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడే బంగారు తల్లులు. ఎంతో శారీరక శ్రమ. మానసిక శ్రమ నిండిన ఈ దారిలో పిల్లలను నడిపించిన పెద్దలు ధన్యులు. కూచిపూడి నాట్యంలో పల్లవిగా మారే ప్రతిపాటా మన వేదవాఙ్మయానికి ప్రతీక. అంటే..గతి తప్పిన టీవీ లు, నెట్ సైట్లు, వృధా కాలక్షేపాలు కట్ చేసి మన సంస్కృతిలో తమ పిల్లలను నడిపించిన తీరుకు భవిష్యత్తులో మంచి ఫలితం ఖచ్చితంగా ఉంటుంది. తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను గౌరవించటం, కళలను గౌరవించడం, సమాజాన్ని గౌరవించడం వారి రక్తంలో ఇంకిపోయి ఉంటుంది. ఇక వారిని చెడగొడతారనే భయం ఉండదు. ఇదే బంగారు సూత్రం. సంగీతంలో గాత్రం వాయిద్యం అన్నీ కలిసిన సంగమమే నాట్యం. అది విరాజిల్లుతున్న లలిత కళలకు అందరం వందనం తెలుపుతాం. కానీ మనలో ఎందరం ఆ కళలను నిలుపుతాం. ఇది కదా ప్రధానం. అందుకే ఒక పని చేద్దాం. ఆ కళలను నేర్పే గురువులను, వాటిని అభ్యసించే శిష్యులను ప్రోత్సహిద్దాం. మన సంస్కృతి సంప్రదాయాలు కనువిందు చేసే అద్భుత కళారూపం కూచిపూడి నాట్యం వారికి నేర్పిద్దాం. తెలుగు ఘనతను చాటుదాం.



**డా. ఎం ఎస్ వి సత్యనారాయణ బాబు, గుడివాడ**

# పిడిఎస్ బియ్యం పట్టివేత..



**వలిగొండ:మే 10 (వార్తా ప్రభ)** మండల కేంద్రంలోని ఓ ఇంట్లో అక్రమంగా ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని నువ్వుల శీను అనే వ్యక్తి అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన ఐదు కింటల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మహేందర్లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టానికి విరుద్ధంగా ఎవరైనా పేద ప్రజలను మభ్యపెట్టి పిడిఎఫ్ బియ్యాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి!!!

● సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి!!!



**మచిలీపట్నం మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ సజావుగా జరిగేందుకు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, వీఆర్వోల తో శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ సజావుగా జరిగేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీఆర్వోలు వారి పరిధిలో ప్రతి పోలింగ్ కేంద్రం తనిఖీ చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత వీఆర్వోలదే అన్నారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ నిర్వహణ సందర్భంగా 12వ తేదీ మధ్యాహ్నం పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని, పోలింగ్ కేంద్రంలో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని, 12వ తేదీ రాత్రి వారు పోలింగ్ కేంద్రంలోనే బస చేయడానికి అవసరమైన ఏర్పాట్లతోపాటు, వారికి టి, స్నాక్స్, రాత్రి భోజనంతో పాటు 13వ తేదీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, మధ్యలో ఉదయం సాయంత్రం స్నాక్స్ అందించాలని వీఆర్వోలకు సూచించారు. అవసరమైన నిధులు ముందుగానే వీఆర్వోల అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు. పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం సమయానికి అందించాలన్నారు. అందుబాటులో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు తదితర సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. వేసవి కాబట్టి ఉదయం సాయంత్రాలు ఎక్కువగా పోలింగ్ జరగవచ్చు, ఎక్కడైనా పోలింగ్ ఆలస్యం అయితే తగిన విద్యుత్తు లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. ఓటర్లకు షామ్యానాలు, కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులైన ఓటర్లకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో మెడికల్ క్యాంపులు పెట్టాలన్నారు. ఓటర్లకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి వోటర్ స్లిప్పులు అందించాలన్నారు. నేరుగా వీఆర్వోలతో మాట్లాడాలని వీసి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సజావుగా జరిపించే బాధ్యత సహాయ రిటర్నింగ్ అధికారులదే , ఈవీఎంలు మోరాయించకుండా ముందుగానే తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఏఎల్ఎంటి లను అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తారన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారులు, తాసిల్దార్ వాహనాలకు జిపిఎస్ అమర్చాలన్నారు. పోలింగ్ సమయంలో ఎక్కడా గొడవలు జరగకూడదని, ఇది పోలీసుల పని అనుకోకుండా, గ్రామాల్లో ఆరా తీసి ఎక్కడైనా గొడవలు జరిగే అవకాశం ఉంటే రిటర్నింగ్ అధికారుల ద్వారా తగిన సమాచారం ముందుగా అందించాలని అన్నారు. మచిలీపట్నం, గన్నవరం, గుడివాడ, పెనమలూరు వంటి అర్బన్ ప్రాంతాల్లో బయట నుండి కొత్త వ్యక్తులు లాడ్జిల్లో బస చేసి పోలింగ్ భగ్నం చేయడానికి కుట్రలు చేసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం గంజాయి వంటి మత్తు పదార్థాలు పంపిణీ అరికట్టాలన్నారు. డి ఆర్ వో కె చంద్రశేఖర రావు, ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, ఎన్నికల సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన అశోక్ దత్తులూరి వారి బృందం.



**కూకట్ పల్లి,మే10 (వార్తాప్రభ)** చేవెళ్ల పార్లమెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కుకట్ పల్లి డివిజన్ దీనబందు కాలనీ సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు అశోక్ దుత్తలూరి, రమేష్ చారి,నర్సింహ రావు, మల్లేష్,మురళి, మోహన్ రెడ్డి, మణి కంత, యూత్ నాయకులు నవీన్, శేఖర్, వాసు,50 మంది నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కూకట్ పల్లి డివిజన్ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ దత్తులూరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు.

# ఏం.ఎల్. ఏ.గాంధీ చే ఫోర్త్ జనరేషన్ షిఫ్ట్ కార్ ఆవిష్కరణ

**కూకట్ పల్లి, మే 10 (వార్తాప్రభ):**కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ మెయిన్ రోడ్ లోని వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు జెడ్ సిరీస్ ఇంజన్ గల ఫోర్త్ జనరేషన్ షిఫ్ట్ కార్ ను శుక్రవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతి సుజుకి న్యూ షిఫ్ట్ కార్ ఎక్కువ మైలేజ్ వచ్చే విధంగా వాహనదారులకు ఆదాయం కలిగించే విధంగా తయారు చేయడం అభినందనీయం అన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు కూడా అనువైనదిగా, సరసమైన ధరకే మారుతి సుజుకి కంపెనీ వారు కొత్త స్విఫ్ట్ కార్ను తీసుకురావడంతో వినియోగదారులకు ఎంతో సులభంగా ఉంటుందని పేర్కొన్నారు. నాటితో పోలిస్తే నేడు ప్రతి ఇంటిలో కారు వాడకం సాధారణమైనదని, ఇటువంటి పరిస్థితుల్లో నూతన టెక్నాలజీతో కూడిన షిఫ్ట్ కారును ప్రవేశపెట్టడంలో ఎంతో సంతోషమైన విషయమంటున్నారు. మొదటి రోజే న్యూ షిఫ్ట్ కార్లకు మంచి ఆదరణ లభించిందని తెలిపారు. కొనుగోలుదారులకు వరుణ్ మోటార్స్ షోరూం వారు కొత్త సౌకర్యాలతో కూడిన కార్లను అందించి వారు మన్నలను సైతం పొందడం ఎంతో అవసరమని షోరూం నిర్వాహకులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నర్నే శ్రీనివాసరావు ,ఎస్బిఐ హైదర్ నగర్ చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు, టి.ఎన్.ఎమ్ అరవింద్, ఏజీఎం పి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# నాని నోరుఅదుపులో పెట్టుకో! ఎక్కువగా మాట్లాడితే నీ చిట్టా బయట పెడతా

● కేశినేని నాని కి సవాల్ విసిరిన కేశినేని శివనాథ్ నానిపై ప్రశ్నాస్త్రాలు

● నానికి ఓపెన్ ఆఫర్ ఇచ్చిన కేశినేని చిన్ని దమ్ముంటే కేసులు పెట్టాలి



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేను ఎన్నికల కమిషన్ కి సమర్పించిన అఫిడవిట్ లో , ఏదైనా కేసులు కవర్ చేయకపోయినా తన ఎన్నికల అఫిడవిట్ ను రద్దు చేయించుకోవచ్చునని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) వైసిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని నాని కి బహిరంగంగా సవాల్ విసిరారు. కేశినేని నాని ఇటీవల మీట్ ది ప్రెస్ మీట్ కేశినేని శివనాథ్ పై చేసిన ఆరోపణలపై కేశినేని శివనాథ్ ఘాటుగా స్పందించారు. ఓ ఎంపిగా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా తన మీద ఆరోపణలు చేయటం ఎందుకు? నేను క్రిమినల్ గా మోసాలు చేస్తే కేసులు పెట్టుకుండా ఎందుకు సైలెంట్ గా వున్నట్లు అని ప్రశ్నించారు. కేశినేని నాని తనపై చేసిన ఆరోపణలు తిప్పికొట్టారు. అంతే కాదు కేశినేని నాని పై ప్రశ్నాస్త్రాలు సంధించారు. గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో కేశినేని శివనాథ్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తాము గతంలో ఏమి చేశాము..భవిష్యత్తులో ఏమి చేయబోతున్నామో మాట్లాడుతుంటే నాని మాత్రం తన పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకన్నాడని ఆరోపించారు. నాని అక్రమాలు, నాని పై వున్న కేసులు, నాని చేసిన మోసాలు అన్ని నిరూపిస్తా..దమ్ముంటే నాని నాపై చేసిన ఆరోపణలు నిరూపించాలన్నారు. నాని తన మాట అదుపులో లేకుండా మాట్లాడితే...ఆయన అవినీతి, మోసాల చరిత్ర అంతా బట్టబయలు చేస్తానని తీవ్రంగా హెచ్చరించారు. నాని తన పై చేసే విమర్శలు, ఆరోపణలు ప్రజలకు పట్టే సమస్యలా అంటూ ప్రశ్నించారు. రెండు సార్లు ఎంపి చేసిన నాని మాటలు చెప్పటం ఎందుకు...నేను ఏమైనా తప్పులు చేసి వుంటే కేసులు పెట్టవచ్చుకదా..కాగితాలు ఏమైనా వుంటే బయటపెట్టవచ్చు కదా అంటూ..ఎందుకు వెనకడుగు వేస్తున్నాడన్నారు. నా అఫిడవిట్ చూస్తే ఏ కేసు లేని వ్యక్తి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడనే విషయం క్లియర్ గా ఎవరికైనా అర్థమవుతుందన్నారు. దమ్ముంటే కేసులుంటే నిరూపించాలన్నారు. 2014 నుంచి 2019 సమయంలో గన్నవరం ఎయిర్ ఫోర్ట్ కట్టించాము..ఒక ఇంటర్నేషనల్ టెర్మినల్ ఓపెన్ చేయటానికి పనులు ప్రారంభించాము. కానీ 2019 నుంచి 2023 వరకు గన్నవరం ఎయిర్ ఫోర్ట్ పనులు జరగలేదు. అంతే కాకుండా ఆ రోజు మనం ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ గ్యాప్ ఫైవ్ బులిటీ ఫండ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చి కొన్ని ఇంటర్నేషనల్ విమానాలు కూడా తిప్పాము. మరి నువ్వు అక్కడ ఎయిర్ పోర్ట్ కి వైస్ చైర్మన్ గా వున్నావు. టెర్మినల్ ఐదు సంవత్సరాల్లో ఎందుకు పూర్తి కాలేదో దానికి సమాధానం చెప్పు. ఇంటర్ నేషనల్ ఫ్లైట్స్ ఎందుకు రద్దు అయ్యాయో చెప్పాలి. కలల రాజధాని అమరావతి ని వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ప్రజల ఆర్థిక వనరులు దెబ్బ తీసి పొట్ట కొట్టారన్నారు. కేశినేని నాని పదేళ్లల్లో ప్రజలకు ఏం చేశారో చెప్పలేరా అనే ప్రశ్నించారు. దమ్ము ధైర్యం ఉంటే విజయవాడ పార్లమెంటు పరిధిలో ఏం చేశావో చెప్పు అన్నారు. నా కారు నంబర్, నా స్టిక్కర్ వాడాడు అంటారని, నా పై అనేక కేసులు ఉన్నాయంటున్న నాని కి దమ్ముంటే అవన్నీ నిరూపించు... ఎన్నికల సంఘానికి చూపించు అని సవాల్ విసిరారు. నా మీద నిందలు వేస్తూ... ప్రజా సమస్యలు గా చిత్రీకరిస్తావా అని చెప్పారు. అసలు ప్రజలకు ఏం చేశావో ఎందుకు చెప్పడం లేదన్నారు. పదేళ్లు ఎంపిగా ఎన్ని అభివృద్ధి పనులు చేశావో చెప్పాలన్నారు. విజయవాడలోఫ్లైఓవర్ ల నిర్మాణం నాని వల్ల జరిగిందా అని ప్రశ్నించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేకుండా నాని ఒక్కడే ఆయన సొంత నిధులతో ఫ్లైఓవర్ కట్టాడా అని ప్రశ్నించారు. ఆనాడు సిఎంగా చంద్రబాబు స్థలాలు ఇచ్చి కేంద్రానికి ప్రతిపాదనలు పంపారని, ఎంపిగా ఢిల్లి వెళ్లి వస్తే... అన్నీ నువ్వే చేసినట్లు అన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ నిత్యం రద్దీగా వుంటుంది. ఆ రైల్వే స్టేషన్ అభివృద్ధి గురించి, రైల్వే ప్రాజెక్టు ల గురించి ఎప్పుడైనా మాట్లాడావా అని గుర్తు చేశారు. అసలు కరోనా సమయంలో ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారు. ఆసుపత్రుల్లో బెడ్ దొరక్క అవస్థలు పడ్డారు. ఆక్సిజన్ సిలిండర్ బ్లాక్ లో కొనలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో అడ్రెస్ లేకుండా ప్రజలను వదిలేసి వెళ్లిపోయావన్నారు. నీ ఆధ్వర్యంలో ఒక్క కొత్త ఆసుపత్రి అయినా తెచ్చావా అని అడిగారు. చంద్రబాబు సిఎంగా ఉండి ఉంటే క్రైసిస్ మేనేజ్మెంట్ చూపించేవారన్నారు. జగన్ సంకన దాక్కున్న నువ్వు... ఆయన్ని నిలదీసే దమ్ముందా అని సవాల్ విసిరారు. అసలు జగన్ విజయవాడ అభివృద్ధికి ఏమి చేశాడో అడగాలన్నారు. కేశినేని నానికి రాజకీయంగా ధైర్యంగా ఎదుర్కోలేక ఎప్పుడు ఎదుటి వాళ్లపై నిందలు వేయటమే పనిగా పెట్టుకున్నాడని చెప్పారు. ఇప్పుడు ఛాలెంజ్ చేస్తున్నా... నేను అడిగిన వాటికి సూటిగా జవాబు ఇచ్చే ధైర్యం నీకు ఉందా అన్నారు. పివిపి పై నోరు పారేసుకుని నోటీసు అందుకోగానే కాళ్ల మీద పడిన వ్యక్తి వి నీవు కాదా అని గుర్తు చేశారు. నా మీద ఏ కేసులు ఉన్నా , రేరా కేసు ఉన్నా నిరూపించాలని సవాల్ విసిరారు. అబద్దాల బతుకు వదిలిపెట్టి... వాస్తవంలోకి రావాలని సూచించారు. నాని ల్యాండ్ గ్రాబర్ అని చెబుతున్నాడు కదా.. ఎక్కడెక్కడ ఏ భూములు వున్నాయో బయట పెట్టాలన్నారు. నీ ఆఫీస్ పక్కన స్థలం కబ్జా చేయాలని చూస్తే పోలీసులు అడ్డుకున్న ది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాని అరాచకాలు, భూకబ్జాల పై నీ సాక్షి, తో అన్ని మీడియా ల్లో ఆధారాలు ఉన్నాయన్నారు. రాయనపాడు, గుణదల శాటిలైట్ స్టేషన్ల నిర్మాణం చేసి చూపిస్తాం అని ప్రకటించారు. మెడికల్ కాలేజ్ నుంచి, నిడమానూరు వరకు మేము ఫ్లైఓవర్ నిర్మాణం చేసి తీరుతామన్నారు వెస్ట్, ఈస్ట్ లను కలుపుతూ స్పానల్ రోడ్ నిర్మాణం చేస్తాం అనే హామీ ఇచ్చారు. కార్మికులు పొట్ట గొట్టి రాక్షస ఆనందం పొందిన వ్యక్తి మీ నాయకుడు కాదా అని ప్రశ్నించారు. ఆటో మొబైల్ రంగాన్ని అభివృద్ధి చేసేలా నిధులు తెస్తా అని ధీమా వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ల ను పూర్తి గా నిర్వహిస్తాం హానీ స్పష్టమైన హామీ ఇచ్చారు. నదుల అనుసంధానం వల్లే రైతాంగం బాగుంటుందన్నారు. మా చంద్రబాబు ఇదే చెబితే కుట్ర, కుళ్లుతో అబద్దాలు ప్రచారం చేశారన్నారు. నీటి ప్రాజెక్టు లు పట్టించుకోని మీ నాయకుడి వల్ల సాగు, తాగు నీటి సమస్యలు వచ్చాయన్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లి ఎప్పుడైనా నువ్వు పరిశీలన చేశావా అని సూటిగా ప్రశ్నించారు. నేను 264 గ్రామాలు తిరిగి వాటి అభివృద్ధి, మౌలిక వసతులకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. 2019-2024 వరకు ఎంపిగా నువ్వు ఏం చేశావో చెప్పే ధైర్యం నీకు ఉంటే బహిరంగంగా ప్రకటించాలన్నారు. ఢిల్లీ, హైదరాబాదు వెళ్లి గోల్ఫ్ ఆడుకోవడమే నీ పని గా పెట్టుకున్నావున్నారు. ప్రజల సమస్యలు పై కాకుండా వ్యక్తిగత ఆరోపణలు చేస్తావా అని ప్రశ్నించారు. నీలాగా నేను వ్యక్తిగత దూషణలు చేసే వ్యక్తి ని కాదన్నారు. నేను ప్రజలకు, నియోజకవర్గానికి ఏం చేస్తానో, ఏం చేయగలనో నేను చెబుతున్నా అని తెలిపారు. దమ్ము, ధైర్యం ఉంటే నానీ మీడియా ముందుకు రా, ఇద్దరం కలిసి బహిరంగ చర్చి చేద్దామన్నారు. నేను ఈ అభివృద్ధి చేశా, ప్రజలకు ఈ మంచి చేశా అని చెప్పు అని తెలిపారు. అవిలేవు కాబట్టే... నా మీద వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నావన్నారు. రతన్ టాటా నా వల్లే వచ్చారు అంటావు.. 2019 తరువాత వాళ్లు ఎందుకు కార్యక్రమాలు చేయలేదన్నారు. తొమ్మిదన్నరేళ్లు చంద్రబాబు గొప్ప అని చెప్పిన నీకు... ఇప్పుడు ఆయన దెయ్యం అయ్యాడా అని ప్రశ్నించారు. చిరంజీవి కన్నా గొప్ప నటుడు అని నాని నిరూపించుకున్నాడన్నారు. కలల రాజధాని అమరావతి వద్దు అని చెప్పడానికి సిగ్గు, శరం ఉందా అని ప్రశ్నించారు. విజయవాడ పార్లమెంటు కు పోటీ చేసే అర్హత నీకు ఉందా అని అన్నారు. జగన్ తో జత కడితే... పైశాచికత్వం బయటకి వచ్చిందా అని అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే అమరావతి ని అభివృద్ధి చేస్తాం అని హామీ ఇచ్చారు. మీ నాయకుడు జగన్ పై ఎన్ని కేసులు ఉన్నాయో నీకు తెలియదా అని అన్నారు వాటి గురించి మాట్లాడు... హామీలు అమలు చేయలేదని జగన్ ను ప్రశ్నించు అని హిత బోధ చేశారు. పార్టీ ఆఫీస్ ల పైనా, టిడిపి కార్యకర్తలు ఇంటి పైనా దాడి చేసిన చరిత్ర నీ పార్టీదన్నారు. చంద్రబాబు వారసులుగా మాకు అభివృద్ధి, సంక్షేమం తెలుసు, చేసి చూపుతాం అని ధీమా వ్యక్తం చేశారు. జగన్ వారసులుగా బూతులు తిట్టే చరిత్ర మీదన్నారు. భూకబ్జాలు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వని చరిత్ర నీదన్నారు. లేబర్ కోర్టు లో నీ పై కేసులు ఉంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మాకు రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం.. మాకు పని చేయడమే తెలుసు అన్నారు. నేను ఎప్పుడూ చిరాకు పడను, నోరు పారేసుకోను.. ప్రజల కోసం పని చేయడమే నాకు తెలుసు అని చెప్పారు. నానికి అహంకారం ఎక్కువ... ఈ చిన్నీ కి ఆదరించే తత్త్వం ఎక్కువ అని తెలిపారు. ప్రజల అండతో విజయవాడ పార్లమెంటు ను అభివృద్ధి చేసి చూపిస్తా అని ప్రకటించారు ప్రధాని మోడీ స్వయంగా వచ్చి ఇక్కడ రోడ్ షో చేశారంటే ప్రజలు అలోచన చేయండన్నారు. పవన్ కళ్యాణ్ రోడ్ షో, సభ ద్వారా ప్రజల్లో మంచి స్పందన వచ్చిందన్నారు. మూడేళ్ల ల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత ఖర్చుతో చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నా పని తీరు మీరే చూస్తారని ప్రజలకు బహిరంగంగా ప్రకటించారు. బూతులు తిట్టే వాళ్లని, రాష్ట్రాన్ని నాశనం చేసే వాళ్లని ఓడించండని పిలుపునిచ్చారు. నా ఆస్తుల విషయంలో నేను వైట్ పేపర్ పెడతా, నాపై గానీ, నాకు బినామీ ఆస్తుల లెక్కలు చూపించాలని సవాల్ చేస్తున్నట్లు ప్రకటించారు. నాపై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవు... ఉంటే చూపండన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ బురద జల్లడమే వారి పని అన్నారు. నేను సవాల్ చేస్తున్నా... దమ్ము, ధైర్యం ఉంటే నా పై కేసులు, అక్రమ అస్తులు ఉంటే ఆధారాలతో బయట పెట్టాలన్నారు. నాని ట్రావెల్స్ మూయడానికి, లోకేష్ కు అసలు సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు. బస్సులు నడపలేక, జీతాలు ఇవ్వలేక మూసుకుంది అతనే అని ఆరోపించారు. ఆనాడు నిబంధనలు కు విరుద్ధంగా బస్సు లు నడపాలని నాని ప్రయత్నం చేశాడని, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పై తిరగబడిన వ్యక్తి నాని అన్నారు. చంద్రబాబు వాస్తవం తెలుసుకుని నానీతో ఆ అధికారికి సారీ చెప్పించారని గుర్తు చేశారు. కేశినేని ట్రావెల్ మూసివేతకు నాని అసమర్థత కారణం అన్నారు. మంచి ట్రెండ్ ఉన్న సమయంలో నడపలేక పోయాడన్నారు. నేను దొంగ సంతకం పెట్టానంటున్న నాని.. నా పై క్రిమినల్ కేసు పెట్టవచ్చు కదా అని సవాల్ విసిరారు. చెల్లి ఏదో మాట అన్నదని.. ఆమె పై రెండు కేసులు పెట్టాడని, కేశినేని మా ఇంటి పేరు .. నాకు సర్వ హక్కులూ ఉన్నాయన్నారు. ప్రజా జీవితంలో నాని లాంటి వ్యక్తులు ఉండకూడు... సమాజానికే అది మంచిది కాదన్నారు. ఇటీవలి ఒక హొటల్ కూడా నాని ప్రారంభించాడని, 34 కోట్లు అప్పు తీసుకుని ఈ హొటల్ పెట్టాడన్నారు. రాము, హేమంత్ పేరు తో హొటల్ ట్రాన్స్ఫర్ చేశాడన్నారు. ఆర్.ఒ.సి ఇంటిమేషన్ లేదు.. అంటే కుట్ర కోణమే కదా అని ప్రశ్నించారు. అప్పులు ఎగ్గొట్టేలా, మళ్లీ లీజు కు కూడా ఇచ్చాడన్నారు. ఇటువంటి అవినీతి, అక్రమాలు చాలా ఉన్నాయని తెలిపారు. వీళ్లా నా పై ఆరోపణలు చేసేది... నేను నిరూపిస్తా.. దమ్ము ఉంటే వాళ్లు నిరూపించాలని కేశినేని శివనాద్ మీడియా ముఖంగా సవాల్ విసిరారు.

# విజయవాడలో ఎమ్ ఎస్ బేగ్ ఒక్కడే రాజకీయ నాయకుడా....

● తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ని అబాసు పాలు చేయడానికి ప్రత్యర్థులు కుట్రే ● ఇది వ్యక్తిగత కక్షసాధింపు చర్యలే... బేగ్ వర్గీయులు మండిపాటు

● ఇది వైసీపీ నాయకుల ఎన్నికల నీచమైన కుయుక్తులే..ఎమ్ ఎస్ బేగ్





**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీల నాయకుల్లో అభద్రతా భావం ఎక్కువైంది. ప్రచారంలో దూసుకోపోతున్న వారి దూకుడు కి కళ్లెం వేయాలని ప్రత్యర్థులు కుయుక్తులు పన్నుతున్నారనేదానికి నిదర్శనంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనారిటీ నాయకులు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఇంటిని ఎన్నికల అధికారులు పోలీసుల సహకారంతో శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎంఎస్ బేగ్ గృహంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు, పోలీసులు.రెండు బృందాలుగా ఎమ్ ఎస్ బేగ్ గృహం, కార్యలయంలో తనిఖీలు నిర్వహించారు.తమ ఇమేజ్ దెబ్బకొట్టలనే ఇలా ఎన్నిల అధికారులకు వైకాపా నాయకులు తప్పుడు ఫిర్యాదు చేసిఉంటారని తేదేపా మైనారిటీ నాయకుడు ఎమ్ ఎస్ బేగ్. ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆకస్మికంగా పశ్చిమ నియోజకవర్గం లోని బేగ్ కార్యాలయం ఆఫీస్ లో తనిఖీలు లను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా మైనారిటీ నాయకుడు మీద దాడిగా అభివర్ణించారు, జగన్ మోహనరెడ్డి నీకులాగా నేను సూట్ కేసులు కంపెనీలు పెట్టి మోసం చేయలేదు, నా కుటుంబం నీతి,నిజాయితీ,మారుపేరుగా నిలిచిందని ఆ మాట పశ్చిమ నియోజకవర్గం లో ఎవరిని అడిగా చెపుతారని, నీ ఉడత ఊపులకు ఎవరు భయపడేది లేదు అని న్వువు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ధైర్యం గా ఎదుర్కోడానికి. సిద్ధం గా ఉన్నా అని తీవ్ర ఎమ్ ఎస్ బేగ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలపై అదే వర్గానికి చెందిన మరో వైసీపీ నాయకుడు అధికారులను ఉసిగొల్పడంపై ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన ప్రజలే "చీ" కొడుతున్నారని ఓటమి భయంతో ఇంత" చీఫ్" గా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులకు రేపు జరగబోయే ఎన్నికల్లో పరాజయం తప్పదని బేగ్ వర్గీయులు శాపనార్థాలు పెడుతున్నారు.

# ఎన్నికల అధికారులు ఆర్.కృష్ణయ్యకు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయాలి. - బీసీ నేత బెజవాడ గణేష్



**విజయవాడ, మే 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బెజవాడ గణేష్ అన్నారు. విజయవాడ గురునానక్ కాలనీలో ఆర్ కృష్ణయ్య పై జరిగిన దాడిని నిరసిస్తూ బీసీ యువకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బెజవాడ గణేష్ మాట్లాడుతూ తక్షణమే ఎన్నికల అధికారులు ఆర్.కృష్ణయ్యకు ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ కృష్ణయ్య అంటే బీసీల సంపదని తెలిపారు

# బీసీలను అవమానించిన పవన్ కళ్యాణ్

● టిక్కెట్లు అమ్మేశావ్... నా తమ్ముడు పోతిన మహేష్ భవిష్యత్తు నాశనం చేశావ్ ● కుమ్మరిపాలెం సెంటర్ నుంచి పోతిన రాము జైభారత్ బ్యాటరీ ర్యాలీ ప్రారంభం ● పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు జైభారత్ బ్యాటరీ టార్చ్ భారీ రోడ్ షో



**విజయవాడ పశ్చిమ మే 10 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** విజయవాడ పశ్చిమలో ఎన్నికల సభ పెట్టి పవన్ కల్యాణ్ బీసీలను అవమానించారని జైభారత్ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు ఆరోపించారు. ఆయన సినీ హీరోలా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ ఇక్కడ వల్లె వేయడం కాదని, పశ్చిమ రాజకీయ చరిత్ర ఆయనకు తెలియదన్నారు. తమ్మిన పోతరాజు, మరుపిళ్ల చిట్టి, పోతిన చిన్నా, సన్యాసిరావు లాంటి వారు ఎమ్మెల్యేలుగా చేసిన చరిత్ర పశ్చిమ నియోజకవర్గానికి ఉందని, ఇది తెలియక బీసీలను తానే పెంచానని పవన్ కళ్యాణ్ అహంకారం ప్రదర్శిస్తున్నారని పోతిన రాము దుయ్యబట్టారు. విజయవాడ పశ్చిమలో కుమ్మరి పాలెం సెంటర్ నుంచి సితార సెంటర్ వరకు జై భారత్ టార్చ్ ర్యాలీ నిర్వహించిన పోతిన రాము కార్నర్ మీటింగులలో ఓటర్లనుద్దేశించి మాట్లాడారు. పోతిన మహేష్ కు జనసేన టిక్కెట్ ఇవ్వకుండా మోసం చేసింది కాక, తనే పెంచి పోషించినట్లు పవన్ కల్యాణ్ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.

**బీసీ రాష్ట్ర నాయకుడిని నువ్వు పెంచేది ఏంటి?**తన తమ్ముడు పోతిన మహేష్ జనసేనలో చేరక ముందే, బీసీ రాష్ట్ర నాయకుడని, రాష్ట్ర విభజన తర్వాత ఆర్. కృష్ణయ్య అటు తెలంగాణాకు వెళ్ళిపోతే, ఇక్కడ బీసీ ఉద్యమాన్ని నడిపింది ఆయనే అని పోతిన రాము గుర్తు చేశారు. పవన్ మీద అభిమానంతో తను రాష్ట్ర నాయకుడు అనేది మరిచి, జనసేన కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టాడన్నారు. నా తమ్ముడు నీ కోసం తగ్గితే, నువ్వు అతని రాజకీయ భవిష్యత్తును నమ్మించి, ముంచేశావని, అతని ద్వారా పార్టీని పెంచుకుని, గిరాకీ వచ్చిందని ఎమ్మెల్యే టిక్కెట్ ఒక ఆర్థిక నేరగాడికి అమ్మేశావని విమర్శించారు. మా తమ్ముడి భవిష్యత్తును నాశనం చేశావ్. అతడిని క్షమించమని బహిరంగంగా కోరాల్సింది పోయి... తలబిరుసు మట్లాడి బీసీలను అవమానిస్తావా? అంటూ పోతిన రాము పవన్ పై విరుచుకుపడ్డారు. అడ్డదారిలో వచ్చిన బీజేపీని పశ్చిమ ప్రజలు నమ్మరని, ఆ అభ్యర్థికి బుద్ధి చెపుతారన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని తాను మోడల్ నియోజకవర్గంగా మారుస్తానని పోతిన రాము ప్రజలకు హామీ ఇచ్చారు. విజయవాడకు ప్రధాని మోదీ వచ్చి ఏం మేలు చేశారని ప్రశ్నించారు. అమరావతి ప్రకటించారా? ప్రత్యేక హోదా ప్రకటించారా? మరి దేని గురించి పవన్ కల్యాణ్, చంద్రబాబు దండాలు పెడుతున్నారని విమర్శించారు. జైభారత్ రోడ్ షోలో పోతిన రాముతోపాటు కార్మిక నాయకుడు బూరాడ యజ్ఞనారాయణ,బెజవాడ నాని, పోతిన శ్రీనివాసరావు, రాయన మణి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న సినీయర్ వైకాపా నాయకులు

● పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్





**మైలవరం,మే 10 (వార్తాప్రభ) :** పలువురు సినీయర్ వైకాపా నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నా రు.స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమం లో టీడీపీ తీర్థం పుచ్చుకున్న నాయకు లు వారి అనుచరులకు ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలుగుదేశం పార్టీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో 2009, 2014 మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన అప్పసాని సందీప్ (నన్ను) ఆయనతో పాటు కఠారి ఉమామహేశ్వరరావు,యర్రా రమేష్, కరెడ్ల సీతయ్య, అప్పసాని బాబురావు, తోటకూర ప్రసాద్,మేలిమి శివ అంజనే యలు మరో 15 మంది పసుపు కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని వారిని కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా..

● హస్తం గుర్తుకు ఓటెయ్యండి - బొడ్డు నోబుల్.



**మండవల్లి,మే 10 (వార్తాప్రభ) :** మండవల్లి మండలం, సింగనపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ కైకలూరు నియోజక వర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్య తనకు తెలుసునని ప్రతి గ్రామంలో ఏ సమస్య ఉన్న ఆ సమస్య పరిష్కార లక్ష్యం గా, పనిచేస్తానని బొడ్డు నోబుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డివిన్వీడి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలెక్స్, కోనాల జయరాజు, బొడ్డు సిఖామణి, రెడ్డి, కృష్ణ, ఎస్ నాగభూషణం మరియు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎన్ఆర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేస్తున్న డిఎన్ఆర్ సతీమణి



**కైకలూరు,మే 10 (వార్తాప్రభ) :** జరగనున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారములో కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు సతీమణి దూలం వీరకుమారి పాల్గొన్నారు.ఈ ఉదయం కైక లూరు లోని ఏలూరు రోడ్ లో వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం లో పాల్గొని ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని.జనాశీస్సులు కూడా వారిరువురికి అందిం చి, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రములో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ మద్యం పట్టివేత



**వలిగొండ,మే 10 (వార్తాప్రభ) :** ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్న వలిగొండ పోలీస్ వివరాల్లోకి వెళితే వలిగొండ పట్టణ కేంద్రంలోని కనకబోయిన ప్రవీణ్ సన్నాఫ్ నాగేష్ శుక్రవారం రోజున ఓ ట్రాలీ ఆటోలో భారీ మద్యాన్ని తీసుకొని బిజెపి నాయకుడు బందారపు రాములు ఇంటికి తరలిస్తున్న క్రమంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మధ్యాన్ని ఆటో డ్రైవర్ నీ అదుపులోకి తీసుకొని వలిగొండ పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు స్థానిక ఎస్సై డి మహేందర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న వారు కనకపోయిన ప్రవీణ్,బందారపు రాములు ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై తెలిపారు.

# సీఎం జగనన్న పాలనకు మరెవరూ సాటిరారు

● రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ,మే 10 (వార్తాప్రభ) :** అభివృద్ధి, సంక్షేమంలో మ-ఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే శిఖరాగ్రాన నిలిచిందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 29వ డివిజన్ మధురానగర్లోని నేతాజీ రోడ్డు, కొబ్బరితోటలో శుక్రవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో ప్రతి గడపకు వెళ్లి.. ఈ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని.. మారుతున్న పేదల జీవన ప్రమాణాలే ఇందుకు నిదర్శనమని మల్లాది విష్ణు అన్నారు. ఈ ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల కార్యక్రమాలు పేదల హృదయాలలో సుస్థిరంగా, చెరగని ముద్ర వేసుకున్నాయన్నారు. కనుకనే కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ జగనన్నే మరలా తమ ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

**ఐదేళ్లలో అక్షరాల రూ. 33.34 కోట్ల సంక్షేమం..** గత ఐదేళ్లలో డివిజన్లో అక్షరాల రూ. 33.34 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా ప్రతి నెలా 1,109 మందికి ఇంటి వద్దకే పింఛన్ గా పింఛన్ అందజేస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 1228 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 3.55 కోట్లు., అమ్మఒడి పథకం ద్వారా 1,372 మంది తల్లులకు రూ. 4.37 కోట్లు., చేదోడు ద్వారా 149 మందికి రూ. 34.70 లక్షలు., ఈబీసీ నేస్తం ద్వారా 48 మందికి రూ. 11.70 లక్షలు., జగనన్న విద్యాదీవెన ద్వారా 858 మందికి రూ. 2.84 కోట్లు., వసతి దీవెన ద్వారా 782 మందికి రూ. 90.71 లక్షలు., కాపు నేస్తం ద్వారా 145 మందికి రూ. 45.60 లక్షలు., సున్నావడ్డీ పథకం ద్వారా 1,545 మందికి రూ. 53.31 లక్షలు., వైఎస్సార్ చేయూత ద్వారా 546 మందికి రూ. 2.18 కోట్ల సంక్షేమాన్ని డివిజన్ ప్రజలకు అందజేసినట్లు చెప్పారు.

**టీడీపీ హయాంలో అభివృద్ధి శూన్యం..** మధురానగర్ అభివృద్ధి విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని మల్లాది విష్ణు ఆరోపించారు. గత పాలకుల బాధ్యతారాహిత్యం.. ఈ ప్రాంత ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డివిజన్ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయడంతో పాటు అన్ని రోడ్లను తీర్చిదిద్దామన్నారు. మధురానగర్ ను మోడల్ డివిజన్ గా తీసుకుని ప్రాంత ప్రజలకు 24ౌ7 త్రాగునీరు అందించేలా.. అమృత్ పథకం ద్వారా కొత్త త్రాగునీటి లైన్లు వేసినట్లు చెప్పారు. రూ. 22 కోట్లతో మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని పూర్తిచేసి.. ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసినట్లు తెలిపారు. రూ.1.15 కోట్లతో కొబ్బరితోట నుంచి శివాలయం వంతెన వరకు యు.వి.నరసరాజు రోడ్డులో సీసీ రహదారి నిర్మించుకున్నట్లు చెప్పారు. రూ. 28 లక్షలతో ఇందిరాకాలనీ రామాలయం రోడ్డు, రూ. 30 లక్షలతో తోట కేదారేశ్వరరావు వీధిలో రోడ్లను నిర్మించుకున్నట్లు వెల్లడించారు. ముదిరాజ్ కళ్యాణమండపం రోడ్డు, నేతాజీ రోడ్డు, ములక్కాయల వీధి, కొబ్బరితోటలలో సీసీ రోడ్లు వేసినట్లు చెప్పారు. రూ. 20 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో మధురానగర్ రైల్వే గేటు నుంచి యు.వి.నరసరాజు రోడ్డు వరకు బీటీ రోడ్డును పునరుద్ధరించుకున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరా కాలనీలోని యుజిడి సమస్యను సైతం పరిష్కరించడం జరిగిందని మల్లాది విష్ణు అన్నారు. ఈ ప్రాంతవాసులకు ఆరోగ్యకర వాతావం-ణాన్ని కల్పించడంలో భాగంగా రూ. 15.35 లక్షలతో నూతన శానిటరీ కార్యాలయాన్ని వీఎంసీ సాధారణ నిధులతో నిర్మించి ప్రారంభించుకున్నట్లు తెలియజేశారు. రూ. 42 లక్షలతో వంగవీటి మోహనరంగా కర్మల భవన్ ను ప్రారంభించడంతో పాటు.. మరో రూ.21.40 లక్షలతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించుకున్నట్లు వివరించారు. లెక్చరర్స్ కాలనీలో రూ. 17 లక్షలతో ఓపెన్ జిమ్, పార్కు ప్రారంభించుకున్నట్లు చెప్పారు. అలాగే వెంకటేశ్వర కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో బావి రోడ్డు, తుంగం కోటేశ్వరరావు రోడ్డు, హనుమంతరావు రోడ్డులోని ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించినట్లు మల్లాది విష్ణు తెలిపారు. కనుక జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి కృష్ణవేణి, కంభం కొండలరావు, అక్బర్, సుధాకర్, నాగమణి, పూర్ణిమ, చీమల గోవింద్, సముద్రపు గోవింద్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జగనన్నకి ఓటేద్దాం జనరంజక పాలన తెచ్చుకుందాం



● సీనియర్ వైసీపీ నాయకుడు ప్రసాద్ రెడ్డి

**విస్సన్నపేట,మే 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో వైసిపి నాయకులు చింతల ప్రసాద రెడ్డి వైసీపీ గెలుపే లక్ష్యంగా గడపగడపకు డెమో ఈవీఎంల ప్రచారం నిర్వహించారు. విజయవాడ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని అన్నకు తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసన్నకు పోలింగ్ బూత్ లలో ఈవీఎం మిషన్ల పై ఉన్న రెండవ నెంబర్ ఫ్యాన్ గుర్తుకే బటన్ నొక్కి మీ పవిత్రమైన ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదల ప్రభుత్వం మనదని పెత్తందారుల ప్రభుత్వం మనకు వద్దని సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ ల సహాయ సహకారంతో ప్రభుత్వ పథకాలన్నీ ఇప్పటివరకు మన ఇంటి ముంగిటకు వచ్చాయని కూటమికి ఓటేస్తే మనం వాళ్ల ఇంటి ముంగిట్లో ఏ ప్రభుత్వ పథకం కావాల్సి వచ్చినా పడి కాపులు కాయాలని వ్యత్యాసాన్ని గుర్తించాలని మరొక్కసారి గుర్తు చేస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో కూడా మనం జగనన్న ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులు పడలేదని గతంలో జన్మభూమి కమిటీల పేరున మనం పడిన ఇబ్బందులు నరకయాతన ఒక్కసారి నెమరు వేసుకోవాలన్నారు. జగనన్న వస్తేనే జనరంజక పాలన వస్తుందని ఇప్పుడు ఇచ్చే పథకాలన్నీ ఇంకా మెరుగుగా ఉంటాయని ఆయన చెప్పారు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగురుతా అన్నట్లు ఉన్న గ్రామ వార్డు వాలంటీర్లను తొలగించే వరకు నిద్రపోని వారు 10000 జీతం ఇస్తాం ఇంటిలో ఉండి 50 వేల రూపాయల సంపాదించుకునేందుకు స్కిల్ డెవలప్మెంట్ నేర్పిస్తామని చెప్పటం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మిద్దె నాగేశ్వరరావు పసుపులేటి పూర్ణచంద్రరావు కాసాని నరసింహారావు వీర్ల వెంకటేష్ పి జగన్ మోహన రెడ్డి, సిహెచ్ రంగారెడ్డి ఎం సత్యనారాయణ పి కిరణ్ రెడ్డి పాలకొల్లు శ్రీను సిహెచ్ విష్ణు స్వాతిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాపులంతా కామినేని వైపే

● కాపు సంఘీయుల సమావేశంలో కమ్మిలి విటల్,ఏ ఎన్ బాబు.



**మండపల్లి,మే 10 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గం, మండవల్లి మండలం, ఎన్డీఏ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాపు నాయకులు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలోని కాపు నాయకులందరూ మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తోనే ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలోని కాపు నాయకులంతా ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ గెలుపు కోసం ఎదురుచూస్తున్నామని, ఎన్ని శక్తులు ఎదురవైనా కామినేని విజయం ఎవరు ఆపలేరు అని కామినేని విజయం తథ్యం అని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో నన్ను కాపు నాయకులను, నా కాపు సోదరులను ఎంత ఇబ్బంది పెట్టావో నీ ఇబ్బందులు కాపు సోదరులు తట్టుకోలేనంత విధంగా, మర్చిపోలేని పరిస్థితుల్లో ఉన్నాయని, సొంత కాపు సోదరుని ఇంత ఇబ్బంది పెట్టావంటే, నీవు ఎటువంటి వ్యక్తువో మేం అర్థం చేసుకోగలమని, నీవు మరల ఎమ్మెల్యేగా గెలవడం అసాధ్యమని మేము మా కాపు సోదరులు అందరం మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తోనే ఉన్నామని అన్నారు. నీవు ఎవరిని ఇబ్బంది పెట్టలేక కాపులను ఇబ్బంది పెట్టావని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాపులు, కాపు నాయకులు, కాపు సోదరులు నీకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. కాపులంతా కామినేని విజయానికి కృషి చేయాలని సూచించారు. ముదినేపల్లి మండలం జనసేన నాయకులు ఏ ఎన్ బాబు మాట్లాడుతూ, కాపులను ఎంత ఇబ్బంది పెట్టావో ఆర్థికంగా ఎంత నష్టపరిచావు నేనే ఒక సాక్షిని ఒక కాపు సోదరుడని చూడకుండా నీవు నీ కుమారుడు ఎంత ఇబ్బంది పెట్టారో నాకు తెలుసని ఆర్థికంగా మీ వల్ల నేను చాలా నష్టపోయానని అదే విధంగా నియోజకవర్గంలో చాలామంది కాపు సోదరులు నష్టపోయారని బాబులంతా ఐక్యతగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాసరావును గెలిపించుకుందామని అన్నారు. ఈ సమావేశంలో కైకలూరు నియోజకవర్గ కాపు నాయకులు, తెలుగుదేశం పార్టీ కాపు నాయకులు, జనసేన పార్టీ కాపు నాయకులు, బిజెపి పార్టీ కాపు నాయకులు నియోజకవర్గంలోని కాపు సోదరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపే సమయం వచ్చేసింది - కురుగొండ్ల



**కలువాయి, మే 10 (వార్తాప్రభ) :** నెల్లూరుజిల్లా కలువాయి మండల కేంద్రంలో బీజేపీ,టిడిపి, జనసేన నేతల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ కలువాయి సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి భారీ ర్యాలీగా కలువాయి బస్టాండు వరకు చేరుకుని అక్కడ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం బాబు రావాలి అని ఆయన అన్నారు. ప్రతి చెనుకి సాగు నీరు అందిస్తామని అలాగే ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన జగన్ బ్రాండ్ మద్యానికి కాలం చెల్లింది అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 18 సంవత్సరం నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళకు నెలకి 1500 రూపాయలు, ప్రతి రైతుకి ఏటా ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం, నిరుద్యోగ యువతకు నెలకి 3000 రూపాయలు సహాయం, చదువు కోసం ఏడాదికి ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉంటే అంతమందికి నేరుగా 15000 రూపాయలు, ఆర్టీసీ బస్సుల్లో అక్కా చెల్లెమ్మలకు ఉచిత ప్రయాణంలాంటి పథకాలతో పాటుఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. మేము అధికారంలోకి వస్తే ఈ వైసిపి ప్రభుత్వం లో జరిగిన అక్రమాలు అన్ని బయటకు తిస్తాము అని అన్నారు. మే 13 తేదీన జరుగు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు సైకిల్ గుర్తు పైన, ఎంపీ అభ్యర్థి అయిన వెలగపల్లి వరప్రసాద్ రావు కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలి - సీనియర్ అడ్వకేట్ వసుకుమార్

● మదర్ థెరీసా, మోస్ట్ ఛారిటబుల్ ట్రస్ట్స్ ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు





**మైలవరం,మే 10 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని సద్వినియో గం చేసుకోవాలని సీనియర్ అడ్వకేట్ సూరిమంచి వసుకుమార్ అన్నారు. మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ మరియు మోస్ట్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో వివిధ కోర్సులలో నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలకు, యువ తకు ఈ నెల 13వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ లో మొ దటిసారి ఓటుహక్కుని వినియో గించుకొనే యువత పాత్ర , మహిళా భద్ర తకు ప్రాదాన్యతనిచ్చే ప్రభుత్వం, ఓటుహక్కుపై ప్రాముఖ్యత గురించి శు క్రవారం ట్రస్ట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సదస్సు కు ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, సీనియర్ అడ్వకేట్ సూరిమంచి వసుకుమార్,రిటైర్డ్ తహశీల్దారు దునకా వరప్ర సాద్, సూర్య నారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ఓటరులో మార్పు రావా లి,ఓటు అనే ఆయుధం తో రాష్ట్రాన్ని,మన ప్రాంతాన్ని సమర్థ వంతంగా పరిపాలి ంచే నాయకుల్ని ఎన్నుకోవాలి,ముఖ్యంగా మహిళా చైతన్యంతో కుటుంబం లో మార్పు రావాలి తదితర అంశాలపై అవగాహన కలిగించారు.

# కాంగ్రెస్ మహిళ అగ్ర నాయకురాళ్ళు అల్కా లంబ మరియు సునీతా రావు లకు గజమాలతో సత్కారం

● ఘనంగా సత్కరించిన శోభారాణి, ఈగ శ్వేత రాజు ముదిరాజ్





**దమ్మాయిగూడ,మే 10 (వార్తాప్రభ) :** నారి న్యాయ్ సమ్మేళనం శుక్రవారం కొంపల్లి లో కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆల్కాలంబ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ సరిత లకు జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, దమ్మాయి గూడ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా జనరల్ సెక్రెటరీ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ ల ఆధ్వ ర్యంలో అల్కాలంబ కి మరియు సునీత రావ్ కి గజమాలతో స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప కాలనీ మూడవ వార్డు మహిళ కాంగ్రెస్ కమిటీ నాయకురాలు నందిని, సైదా, నర్సమ్మ, అలియా, రమణమ్మ, జయమ్మ, వందన, రుబీనా, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి రోడ్ షో



**వీరులపాడు, మే 10 (వార్తాప్రభ) :** మండలంలోని అల్లూరు గ్రామంలో ఈరోజు వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటేరు మల్లేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరొకసారి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బందెల రాణి , ఎంపీటీసీ లు ఆదాం, బాయమ్మ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు, తణుకు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి కారుమూరి నాగేశ్వర రావు యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ ఆయన్ను కలిసి, సంఘీభావం తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పట్టెబోయిన మాల కొండయ్య యాదవ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మన్నే పోతురాజు యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు.**

–తణుకు,మే 10 (వార్తాప్రభ) :

# రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గాలి వీస్తోంది

● సార్వత్రిక ఎన్నికల్లో కృష్ణ ప్రసాద్ కు భారీ విజయం తథ్యం ● శాసనమండలి మాజీ స్పీకర్.యం.ఎ షరీఫ్





**మైలవరం,మే 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గాలి వీస్తోందని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు భారీ విజయం తథ్యమని శాసనమండలి మాజీ స్పీకర్.యం.ఎ షరీఫ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మైలవరంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాదు తో కలిసి షరీఫ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైలవరం పట్టణం ప్రధాన కూడలి బోసు బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి 130 నుంచి 140 సీట్లు వస్తాయని అన్ని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. జగన్మోహన రెడ్డి పాలనలో ఆంధ్ర రాష్ట్రం అప్పుల కుంపటి గా మారిందని పేర్కొన్నారు. మైనారిటీ ఓట్లు కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమ మే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని మైనార్టీ సోదరులు తెలుగుదేశం పార్టీ కి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని అన్నారు. ఈనెల 13వ తేదీన జరగబోయే పోలింగ్ లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేశినేని చిన్ని లను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కల గాంధీ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమా నులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాజ్యసభ్య సభ్యులు ఆర్. కృష్ణయ్య పై దాడిని ఖండించిన గుడివాడ నియోజకవర్గ బిసి సంఘం నేతలు

● ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోలేకే పచ్చమూకల దాడి..

● రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ దోషులను కఠినంగా శిక్షించాలి..

**గుడివాడ,మే 10 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ నియోజకవర్గం బిసి సంఘం ఆధ్వర్యంలో శ్రీరామ్ పురం బిసి సంఘం కార్యాలయం నందు గురువారం కాళహస్తి నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికలు ప్రచారం లో భాగంగా రోడ్డు షో లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పై రాళ్ళ తో దాడి చేయించటం దారుణం.. ఈ విషయం పై ఖండిస్తూ కొద్ది రోజులు క్రితం ముఖ్యమంత్రి జగన్ పై రాళ్లతో దాడి చేయించటం, ఇప్పుడు బిసి నాయకుడు ఆర్ కృష్ణయ్య పై దాడి చేయించటం చూస్తూ ఉంటే కొంతమంది పచ్చ మూకలు ప్రజాస్వామ్య బద్ధంగా జగన్ మోహనరెడ్డి ని ఎదుర్కోలేక, వైయస్సార్సీపికి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు అండగా ఉన్నారని అసూయతో దాడులు చేయిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం లో ఇలాంటి దాడులు చేయటం కరెక్ట్ కాదు. ఏ పార్టీల్లో ఉన్న బిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు ఖండించాలి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీరియస్ గా పరిగణలోకి తీసుకోని దర్యాప్తు జరిపి దోషులని, వెనుక ఉండి ప్రోత్సహించిన వారిని శిక్షించాలని, ఇలాంటి దాడులు భవిష్యత్ లో ఎవరిపైన జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రావులకొల్లు మల్లేశ్వరావు, గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు అగస్తి ఆది విష్ణు, బీసీ సంఘం గౌరవ సలహాదారులు బందారు రాధాకృష్ణ, యార్లగడ్డ గోవర్ధనరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గులిపల్లి ప్రభాకర్ రావు, కృష్ణాజిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చింతలూరు సత్యనారాయణ, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు దొండపాడు వెంకటకృష్ణ, గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం ఉపాధ్యక్షులు మండాది శ్రీనివాసరావు, బంటుపల్లి సూర్యనారాయణ, నున్న గణేష్ బాబు, బీసీ యువజన విష్ణు మూర్తుల వెంకట రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# వరంగల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం



**తొర్రూర్,మే 10 (వార్తాప్రభ) :** డాక్టర్ కడియం కావ్యం ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాటోత్ బాలు నాయక్అన్నారు. శుక్రవారం తొర్రూర్ లో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగానే ప్రమాదంలో పడేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లను రిజర్వేషన్ లేకుండా చేసే కుట్ర జరుగుతుందని ఆయన అభివర్ణించారు. లంబాడి హక్కుల పోరాట సమితి కడియం కావ్య కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన అన్నారు. పాలకుర్తి నియోజకవం-ర్గం లో స్థానిక స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో భారీ మెజార్టీతో కడియం కావ్య గెలిపించాలనిఆయన అన్నారు. దేశంలో మరోసారి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలపై దాడులు అణిచివేతలు. ఎక్కువ అయితదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు భూక్య గిరి నాయక్. స్థానిక మండల నాయకులు . జాటోత్ బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సూరే గాంధీ రాజకీయ జీవితానికి, క్రమశిక్షణకు దక్కిన గౌరవం

**గుడివాడ,మే 10 (వార్తాప్రభ) :** బుధవారం రాత్రి గన్నవరం ఎయిర్పోర్టు లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ గారిని కలిసిన మచిలీపట్నం పార్లమెంట్ బిజెపి కన్వీనర్ సూరే లక్ష్మీనా రాయణ (గాంధీ). ఈ సందర్భంగా ఎన్డీఏ గెలుపుకి మీరందరూ కష్టపడాలని డబుల్ ఇంజన్ సర్కారు రాష్ట్రంలో కూడా రావాలనీ.. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మోదీ సూచించినట్లుగా సూరే గాంధీ తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విశిష్టమైన వ్యక్తి నరేంద్ర మోడీ గారిని అలాంటి మోడీ గారిని స్వయంగా కలపటం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీకి జిల్లా అధ్యక్షులు శ్రీ గుత్తికొండ శ్రీ రాజబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# చిట్టబోయిన నందకిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ ఆత్మీయ సమ్మేళనం





**హైదరాబాద్,మే 10 (వార్తాప్రభ) :** హైదరాబాద్, తిలక్ నగర్, బతుకమ్మ కుంట రోడ్డు దగ్గర యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యం లో నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాజ్యసభ సభ్యులు బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎన్ లక్ష్మణ్ మాట్లాడుతూ యాదవుల పట్ల అంకితభావంతో పనిచేసే పార్టీ బిజెపి పార్టీ అని, అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక సీట్లు కేటాయించిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. యాదవులంతా సంఘటితం కావాలని తమ ఓటు బ్యాంకుతో బిజెపిని గెలిపిస్తే తద్వారా యాదవుల రాజ్యాధికారానికి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి ఎంపీ కిషన్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ యాదవ సమ్మేళనంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాలు పాలించిన వారు యాదవులు అని అన్నారు. ఇక్కడ ఈ సభలో ఇంతమంది యాదవులతో ఆత్మీయ సమ్మేళనం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. యాదవ జాతి ఐక్యమత్యమే యాదవ రాజ్యాధికారం అన్నారు. దీనికై రాష్ట్రంలో ఉన్న యాదవులందరినీ ఐక్యం చేసి వారికి యాదవ రాజ్యాధికారం గురించి వివరించి వారిని మేలుకొలిపే బాధ్యత యాదవ నాయకులదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, యాదవుల ఆత్మీయ సమ్మేళనం సభాధ్యక్షులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్, గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉప్పల పాండు యాదవ్, బేగంబజార్ కార్పోరేటర్ శంకర్ యాదవ్, కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ రమేష్ యాదవ్, సదన్ కా భాష లడ్డు యాదవ్, ఎర్రగుంట్ల ప్రభాకర్ యాదవ్,వక్తలు మల్లేష్ యాదవ్, జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్, జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంశీ యాదవ్, సినీ ఆర్టిస్టు కరాటే కళ్యాణి యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, గొర్రెల మేకముల పెట్టుకుంటారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, ప్రముఖ సేవా తత్పరులు ఆలా బాలయ్య శ్రీకృష్ణదేవరాయల గ్రంథం ప్రచురకర్త మరియు యాదవ బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

# నేడు జరిగే సీఎం జగన్ సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే డిఎన్ఆర్




**కైకలూరు,మే 10 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు పట్టణంలోని తాలూకా సెంటర్లో మధ్యాహ్నం 12:00 లకు ఎన్నికల ప్రచార నిమిత్తం మన ముఖ్యమంత్రి , సంక్షేమ సారధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కైకలూరులోని తాలూకా సెంటర్ వద్ద జరిగే భారీ బహిరంగ సభకు విచేస్తున్నారు. కావున నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, వైఎస్సార్సీపీ శ్రేణులు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము అని ఎమ్మెల్యే డిఎన్ఆర్ అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కైకలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులకు పిలుపునిచ్చారు.

# కూటమి పార్టీల అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ.. బిజేపి, గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**గుడివాడ,మే 10 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్ ఆధ్వర్యంలో స్థానిక గుడివాడ మెయిన్ రోడ్డు నందుగల వినాయకుని దేవాలయం నందు ఎన్డీఏ కూటమి అభ్యర్థులైనటువంటి బందరు పార్లమెంటు జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరీ, గుడివాడ అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి వెనిగండ్ల రాము గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు అర్జున్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న రైల్వే గేట్లు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన, లోక్ సభ సభ్యులు బాలశౌరీ తీవ్రంగా కృషిచేసి కేంద్ర శాఖ మంత్రి నితిన్ ఘట్కరీ వారి సహకారం వల్ల ఫ్లైఓవర్ బ్రిడ్జికి నిధులు మంజూరు చేయించి పనులను మొదలుపెట్టడం బాలశౌరీ గారి వల్లే సాధ్యమైందన్నారు. అలాగే బందరు పోర్ట్ ని సాధించడంలో జిల్లాలో హైవే కనెక్టివిటీ రోడ్లను నిర్మించడానికి కావలసిన నిధులను సాధించడంలో ఆయన కృషి మరువ లేనిదన్నారు. అలాగే వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ.. ముఖ్యంగా గుడివాడ అభివృద్ధి చేస్తానికి కంకణం కట్టుకున్న రాముని బలపర్చాలనీ కోరారు. ఈక్రమంలో ఆరో నెంబర్ గ్లాస్ గుర్తు మీద బటన్ నొక్కి ఎంపీగా బాలశౌరీని మరియు 4నెంబర్ సైకిల్ గుర్తు పైన ఓటు వేసి వెనిగండ్ల రాముని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలనీ పిలుపునిచ్చారు. బి.జే.పీ పట్టణ ఉపాధ్యక్షులు మామిడాల వెంకటరమణ కుమార్, చింతపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పల్లపోతు మురళీ, కార్యదర్శులు చందు ఆంజనేయులు, కొయ్యన శ్రీనివాస్, కోశాధికారి కటకం తిరుపాల్ గుప్తా, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు పరుచూరి మురళీ, వాసవీ పరివార్ కృష్ణాజిల్లా అధ్యక్షులు కూరాళ్ల శ్యాంసుందర్, పట్టణ బిజెపి సభ్యులు సందు కుమార్, పోలుగాని మోహన్, సంగటి త్రినాథ్, పట్టణ మహిళా మోర్చా సభ్యులు కాగిత లలితా దేవి, గొరిపర్తి సాయి అఖిల, జనసేన నాయకులు కోన కేశవ తదితరులు పాల్గొన్నారు.

# వరుపుల సుబ్బారావు ఇలాకాలో తర్షిత్ కు బ్రహ్మ రథం



**ఏలేశ్వరం,మే 10 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం దివంగత నేత వరుపుల రాజా ఆశయ సాధనలో భాగంగా నియోజక వర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా పోటీ చేయుచున్న తన తల్లి వరుపుల సత్య ప్రభ రాజా గెలుపు కోసం తనయుడు వరుపుల వారసుడు నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ యువ నాయకులు,యువకిషోరం సాయి తర్షిత్ ఏలేశ్వరం మండలం, లింగంపర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈటిడిపి శ్రేణులు సాయి తర్షిత్ ఘన స్వాగతం పలికారు. అడుగడుగున మహిళలు పూలు చల్లుతూ, హారతులు పట్టారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపులు సుబ్బారావు ఇలాకాలో తర్షిత్ కు బ్రహ్మరథం పట్టారు. అమ్మని గెలిపించే బాధ్యత మాది అంటూ తర్షిత్ కి హామీ ఇచ్చారు. యువకులు తర్షిత్ తో ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు అంతా రాజన్న వారసుడు వచ్చాడు అంటూ నినాదాలతో ప్రచారం హోరెత్తించారు. ప్రచారంలో భాగంగా సాయి తర్షిత్ కర పత్రాలు పంచుతూ మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ అమ్మని గెలిపించాలని, సైకిల్ కి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# మెరుగుమాల శోభనాద్రి, రమాదేవి దంపతుల వితరణతో "ఉచిత మజ్జిగ పంపిణీ"

● ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్, గుడివాడ వారీ ఆధ్వర్యంలో..



**గుడివాడ,మే 10 (వార్తాప్రభ) :** శుక్రవారం స్థానిక బంటుమిల్లి రోడ్డు లో పెద్ద శివాలయం ఎదురుగా శ్రీకృష్ణ ఫెర్టిలైజర్స్ షాపు వద్ద ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్, గుడివాడ వారీ ఆధ్వర్యంలో క్లబ్ లైఫ్ పెట్రన్ కపుల్స్ మెరుగుమాల శోభనాద్రి, రమాదేవి దంపతుల 46వ వివాహ దినోత్సవం సందర్భంగా "ఉచిత మజ్జిగ పంపిణీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండు టెండలు, వేసవి తాపముల నుండి ఉపశమనం పొందేందుకు సుమారు నాలుగు వందల మంది పాదచారులకు, రోజు వారీ కార్మికులకు అలాగే యాచకులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేపట్టిన క్లబ్ లైఫ్ పెట్రన్ కపుల్స్ మెరుగుమాల శోభనాద్రి, రమాదేవి దంపతులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మెరుగుమాల శివరామకృష్ణ, కార్యదర్శి కోన రామారావు, కోశాధికారి కొమరవోలు రామకృష్ణ, డిప్యూటీ గవర్నర్ ఆర్జా ప్రసాద్, జెడ్.సి. పొన్నూరు సత్యనారాయణ, బొప్పన కుటుంబరావు, మున్నలూరు రామకృష్ణ, మాజీ గవర్నర్ బొగ్గవరపు తిరుపతయ్య, చందన వేణు నాయుడు, పినపాక చంద్రశేఖర్, కె. తిలక్, బ్రహ్మాజీ, క్లబ్ పెద్దలు మరియు సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి వారికి ఆర్థిక సహాయం



**నందవరం,మే 10 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండల హెడ్ క్వార్టర్ ఎస్సీ కాలనీలో విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి తెదేపా అభ్యర్థి బివి జయనాగేశ్వర రెడ్డి, కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి కురువ పంచలింగాల నాగరాజు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఉమ్మడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో 167 హైవే రోడ్డు పై మగతి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన రంగన్న అనే వ్యక్తి పరామర్శించి కొంత ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్న రాముడు, మాజీ ఎంపీటీసీ తిమ్మరాజు, మల్లేష్, వెంకటేష్, శ్రీను, ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ రామన్నగౌడు, జనసేన మండల నాయకులు ఎల్లప్ప, సాధిక్,శివ, తోటపాండు, మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబే పెద్ద సైకో -వల్లభనేని వంశీ స్పందన




**గన్నవరం,మే 10 (వార్తాప్రభ) :** నన్ను సైకోని అన్న చంద్రబాబు నాయుడు పెద్ద సైకో. పార్టీ మారితేనే సైకోనా, ఎమ్మెల్యేగా మొదట గెలిచిన కాంగ్రెస్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరాడు. ఆయనే పెద్ద సైకో ,పవన్ కళ్యాణ్ మొన్న జరిగిన మీటింగ్లో భువనేశ్వరి ని తిట్టాను అంటున్నాడు.. అది పొరపాటు జరిగిందని నేనే ఒప్పుకున్నా... మరి పవన్ కళ్యాణ్ అమ్మని తిట్టినప్పుడు చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ నోరు ఎందుకు మూసుకున్నాడు . నేను బహిరంగ క్షమాపణ గన్నవరం సెంటర్లో చెప్తే చంద్రబాబు నాయుడు తన మామ పదవినిచ్చిన దైవంతో సమానమైన నందమూరి తారక రామారావుపై వైస్రాయ్ హోటల్ లో చెప్పులు వేయించినందుకు, అసెంబ్లీలో మైకు కట్ చేయించినందుకు బహిరంగ క్షమాపణ చెబుతాడా?అని ప్రశ్నించారు. ఆయనను చెప్పమనండి నేను సిద్ధం. ఓడిపోయిన తరువాత ఊరు వదిలి పారిపోతారు.. ఎన్నికల ముందు ప్రత్యక్షమవుతారు. కరోనా సమయంలో పారిపోయారు. గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్ జరుగుతున్నది గత 50 సంవత్సరాల నుంచి. ఇప్పటినుంచి కాదు కదా.. ఇక్కడ సహజ వనరులు ఉన్నాయి. ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళుతుంది. అలాగే మనకు ఇసుక దొరకదు, అక్కడ నుంచి ఇక్కడ తెచ్చుకుంటున్నాం. మైనింగ్ చేసేటప్పుడు పూర్తి అనుమతులు ఉండి ప్రభుత్వానికి పన్ను చెల్లించి మైనింగ్ చేస్తారన్నారు. ఇది గన్నవరం కు కొత్త కాదు. బ్రహ్మ లింగయ్య చెరువు కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా చేయడం కోసం12 కోట్లు కేటాయించిన అభివృద్ధి చేయమని, అంతేగాని అది రిజర్వాయువు చేస్తామని చెప్పలేదన్నారు. పూడిక తీస్తే వచ్చిన మట్టి అమ్మ కొండ రోడ్డు మీద పోయమంటారా అది ప్రభుత్వం అమ్మినది నేను అమ్మింది కాదు. మతిభ్రమించి మాట్లాడుతున్నారు.. పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడన్నారు. సొంత ఇల్లు, ఆఫీసు లేని వాళ్ళు ఇక్కడకు వచ్చి పిచ్చి మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ఐదు సంవత్సరాల లో ఒక్క బిల్డింగ్ కట్టలేని బాబు సింగపూర్ అండ్ నిర్మిస్తాననటం భ్రమన్నారు. గన్నవరానికి ఈ కొత్త బాబు వచ్చిన తర్వాత కుల రాజకీయాలు మొదలయ్యాయి. 20 సంవత్సరాల్లో ఎప్పుడు కుల సంఘాలు మీటింగులు పెట్టలేదన్నారు. చంద్రబాబు నాయుడు కి పదవి బిక్ష పెట్టింది కరణం బలరాం. ఆయననే మరిచిపోయిన వ్యక్తి చంద్రబాబు నాయుడనీ విలేకరుల సమావేశంలో వంశీ తెలిపారు.





ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరీ గారిని గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అలాగే గుడివాడ నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి వెనిగండ్ల రాము గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుచూ మార్కెట్ సెంటర్, రైతు బజార్, ఎన్టీఆర్ స్టేడియం, పోస్ట్ ఆఫీస్ రోడ్ మరియు ఏలూరు రోడ్ లో గల వ్యాపారస్తుల్ని కలిసి, కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుకృష్ణా ప్రాజెక్ట్ డెల్టా కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) పార్టీ నాయకులు కంచర్ల సుబ్రహ్మణ్యం, ప్రముఖులు కొత్త మురళీకృష్ణ, ఎస్ ఎస్ నాయుడు, ఆదిత్య కలర్ ల్యాబ్ పూర్ణ, పరిటాల వెంకట కిరణ్, టీడీపీ నవీన్ మరియు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,మే 10 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188